

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

ఓయూకు ఎన్నికల ఫీవర్



- అభ్యర్థులుగా, ప్రచారకర్తలు, విమర్శలుగా ఒక్క ఓయూ ఎన్నో రోల్స్..
- పొట్టకూటి కోసం కొందరు రాజకీయ భవిష్యత్ కోసం మరికొందరు..

వివరాలు 4లో

ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్
- నేటి కేటీఆర్ రోడ్‌షో,సభలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి

వివరాలు 4లో



ఎన్నికల ప్రచారంలో
దూసుకుపోతున్న కాంగ్రెస్

తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతోంది. గ్రేటర్ హైదరాబాద్ పై ప్రత్యేక దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలోనే కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో "కాంగ్రెస్ విజయభేరి సభ" శుక్రవారం నిర్వహించింది.ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ.. ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని అబద్ధాలు చెప్పారని, 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తామన్నారన్నారు. కానీ ఇంత వరకు పట్టించుకున్నా పాపానా పోలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ధనిక రాష్ట్రంగా ఉండేదని ఖర్గే పాత లెక్కలు వివరించారు.

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

వివరాలు మెయిన్‌లో..



8 లో...

రూ.10 లక్షల హవాలా సొత్తు స్వాధీనం

ఎన్నికలకు అధికారులందరూ
సిద్ధంగా ఉండాలి

- ఓటరు స్లిప్పులు పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- ఆర్వోలు, ఏఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల అధికా రులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వారికి అప్పగించిన విధులను నిర్వహించాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్

మిగతా 2 లో

కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



8 లో...

- సిజేరియన్ డెలివరీలను తగ్గించాలి.. సిబ్బంది సమయపాలన పాటించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి

'ఓటు వేయడం ప్రాథమిక హక్కు'
- నగరంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్






నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటువేయడం ప్రాథమిక హక్కని పోలీసులు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం టప్పచబుత్ర, నారాయణగూడా, శాలిబండా, మలక్‌పేట్, దోమల్‌గుడా, మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశామని, ఎలాంటి వదంతులను నమ్మొద్దన్నారు. అర్హులందరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తప్పుడు ఆరోపణలతో ఉద్యోగం నుంచి తొలగించారని
వారసిగూడలో కుటుంబం ఆత్మహత్య
స్థానికంగా విషాధచాయలు



4 లో...

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు

8 లో...



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

2

శనివారం | నవంబర్ 18 2023 | www.navatelangana.com

సీపీఐ (ఎం) పార్టీ అభ్యర్థి మద్దెల దశరథను గెలిపించాలి

సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్.అరుణ జ్యోతి

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి మద్దెల దశరథు ను గెలిపించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్.అరుణ జ్యోతి ప్రజలను కోరారు. నియో జకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్‌లో బాపూజీ నగర్, మొరం బొంద, ఫ్రెండ్స్‌కాలనీ,వినోబానగర్, తదితర ప్రాంతాలలో ఇంటింటికి కరపత్రం పంచుతూ ప్రచారం నిర్వహించారు. అరుణ జ్యోతి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు తమ నిరంకుశ పాలనకు ప్రజలను లూటీ చేస్తున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తు సామాన్య ప్రజలను విస్మరిస్తున్నారు



అన్నారు. సీపీఐ (ఎం) అభ్యర్థులను గెలిపించి ప్రశ్నించే గొంతులను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అజయ్ బాబు పద్మ సీపీఐ (ఎం) నాయకులు అరవపల్లి శ్రీరాములు లావణ్య కావ్య రామంజన్, రజియాబేగం ఎస్‌కే భాష పాల్గొన్నారు.

అధికారులందరూ సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు)లతో ఓటరు స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు, వెబ్ క్యాస్టింగ్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముం దస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, ఇంటింటికీ వెళ్ళి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి పకడ్బందీగా పంపిణీ చేయాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీపై ఫిర్యాదులు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముంద స్తుగా తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సిబ్బందికి, పీవోలు, ఏపీవోలకు శిక్షణా తరగతులు నిర్వహిం చామని, అందుకు తగినట్టుగా వారు ఎన్నికల విధులను నిర్వహించాల న్నారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంట వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాల వివరాలను పూర్తి సమాచారంతో తెలిసి ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, ఇందుకు అవస రమైన యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా అందు బాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరి గేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికా ప్రకారం ముందుకెళ్ళాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దష్టికి తీసుకురావాలని తెలిపారు. అదనపు రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ఆధారంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు పంపిణీ

జిల్లాలో ర్యాండమైజేషన్ సంఖ్యను ఆధారంగా తీసుకుని అవసరమైన నియోజకవర్గాలకు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు పంపిణీ చే స్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజ యేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులతో కలిసి మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి శాసనసభ నియోజకవర్గాల ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల అదనపు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను ర్యాండ మైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించారు. మేడ్చల్ అసెంబ్లీ నియో జకవర్గానికి 735 బ్యాలెట్ యూనిట్లు, 5 కంట్రోల్ యూనిట్లు, కుత్బుల్లా పూర్ నియోజకవర్గానికి 12 బ్యాలెట్ యూనిట్లు, 12 కంట్రోల్ యూ నిట్లు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి 525 బ్యాలెట్ యూనిట్లు అవసర మవుతాయన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల శుక్రవారం రసూల్‌పూరలో రెండో వార్డులో ఇంటింటికి పాదయాత్ర చేశారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రసూల్‌పూరలో డబుల్ బెడ్ రూం రాని వారికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు కట్టి చూపిస్తామని డాక్టర్ వెన్నెల తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళలు, స్థానికులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు సమన్యాయం

సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలో అమీర్‌పేట్ డివిజన్‌లోని బుద్ధ నగర్ అంకమ్మ బస్తీ, సీక్ వాడి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ... మేనిఫెస్టో విడుదలతో ప్రజలకు తమపై పూర్తి నమ్మకం ఏర్పడిందన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ తేదీలతో సహా ప్రకటించామని ఆ దమ్ము ఏపార్టీలకు లేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు మేనిఫెస్టోలో అవకాశం లభించిందని సమసమాజ నిర్మాణం కోసం ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. బికే గూడ మసీదు వద్ద కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని వారు ప్రకటించారు. అన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మాత్రమే సంక్షేమం కోసం పాటు పడుతుందని అభిప్రాయపడ్డారు.

బహుజనుల రాజ్యం కోసం కట్టుబడి పని చేయాలి



మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య

నవతెలంగాణ-బంజారా హిల్స్

బహుజనుల రాజ్యం కోసం బహుజనులందరూ ఏకమై పోరాడాలని అప్పుడే అగ్రవర్ణాల అగ్రకులాల ఆధిపత్యాన్ని అరికట్టగలుగుతామని అఖిల భారతీయ వెనుకబడిన తరగతుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాస్ ఫెడరేషన్ సమావేశంలో సంఘ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్, జగన్నాథ ప్రవీణ్‌లతో కలిసి మాట్లాడారు. బీసీ కులగణన చేపట్టే పార్టీలకు మద్దతు ఇచ్చి అగ్రవర్ణలైనా ఓటు బ్యాంకులో నాలుగు, ఐదు, పది శాతం ఉన్న వారిని ఓడించి బహుజనుల రాజ్యాధికారం వైపు బీసీలు ఏకమై ఈ ఎన్నికల బరిలో ఉన్న వారి గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. బీసీ అభ్యర్థులకు గెలిపించుకొని అగ్ర వర్ణాలను ఓడించి బీసీ రాజ్యాధికారణ స్థాపనకు కృషి చేయాలని అప్పుడే బీసీల అభ్యున్నతికి అభివృద్ధికి విద్య ఉపాధి రాజకీయ అవకాశాలకు స్థానం కల్పించే పరిస్థితులు మెరుగ్గా ఏర్పడతాయని సూచించారు.

ఎన్నికల నిబంధనలకు తుట్లు..

నవతెలంగాణ-ఓయూ



ఎలక్షన్ల నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సల్ధంలో మెట్రో పిల్లర్లకు, బస్ షెల్టర్లకు చేసుకుంటున్న ప్రచారాలు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు విరుద్ధమని హైదరాబాద్ జిల్లా టీజేఏసీ కో ఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్ అన్నారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ స్పందించి 24 గంటల్లో తొలగించాలని తీసుకున్న నిర్ణయానికి టీజేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు జిల్లా టీజేఏసీ కోఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్ తెలిపారు.

దేశంలో ప్రజా సంక్షేమమే మా పార్టీ ధ్యేయం

ఆర్‌పీఐ పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రామ్ పాశ్వాన్ అతావెలే

నవతెలంగాణ-బంజారాహిల్స్

నేషనల్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రామ్ పాశ్వాన్ అతావెలే శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని దేశంలోని 5 రాష్ట్రాల్లో ఎన్నికలు 12 మంది ఎమ్మెల్యే ముగ్గురు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందులో ముగ్గురు కూడా తమ పార్టీ వారే కానీ వారి నామినేషన్లు ఆమోదం పొందలేక ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అలాగే ఐదు రాష్ట్రాల్లో మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవి, శివ నాగేశ్వర్, ప్రబుదాస్, శ్యామీయల్ పాల్గొన్నారు.

ఆచరణకు సాధ్యంకానీ కాంగ్రెస్ హామీలు

- ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్ నగర్ లోని సుభాష్ నగర్, సాయిబాబా నగర్, జై ప్రకాష్ నగర్, కైలాష్ నగర్‌లలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు ప్రతి ఇంటా మంగళహారతులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. మా సమస్యలు పరిష్కరించి, మాకు అన్ని విధాలుగా అండగా నిలిచిన శ్రీనన్న కే మా ఓటు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కూడా తప్పుడు హామీలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ నాయకులు మోసపూరిత, అమలుకు సాధ్యం కాని హామీల ను ఇస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులకే గ్యారెంటీ లేదు కానీ.. వారు చెప్పే గ్యారెంటీలను ఎవరు నమ్ముతార˘న్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శేఖర్, మాజీ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు బాల రాజ్, సరాఫ్ సంతోష్, నోమాన్, సురేష్ గౌడ్, కర్నాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజేష్, పుష్పలత తదితరులు ఉన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లక్ష ఇండ్లను నిర్మిస్తాం



నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే అది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేనని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం రాత్రి ఆయన సనత్ నగర్ లోని 60 ఫీట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సౌభాగ్యనగర్‌లో శ్రీ రాజ రాజేశ్వరి నగర్, సౌభాగ్య నగర్, తులసీ నగర్ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తనకంటే ముందు 40 సంవత్సరాల పాటు ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించిన నేతలు ఎంతో ఉన్నతమైన పదవుల లో ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో అభివృద్ధి చేశామని చెప్పారు. ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న మర్రి చెన్నారెడ్డి ఈ ప్రాంత ప్రజలకు కనీసం త్రాగునీటిని కూడా సక్రమంగా అందించలేక పోయారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత సనత్ నగర్‌లో భారీ మంచినీటి రిజర్వాయర్‌ను నిర్మించి త్రాగునీటి సమస్య పరిష్కరించామని తెలిపారు. సొంత ఇల్లు లేని పేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల మేరకు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో 70 వేల ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. తన గెలుపు కోసం ఎంతో శ్రమిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షు డు కొలను బాల్ రెడ్డి, బస్తీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, రాంమోహన్ చారి, ఆంజనేయులు, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల కోసం హైదరాబాద్‌కు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ స్వాగతం పలికిన సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ.. అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలిసి ప్రచారంకు రావాల్సిందిగా వారిని కోరారు.
నవతెలంగాణ-బేగంపేట్



23,24న కాస్మెటిక్ అండ్ సెలూన్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-బంజారా హిల్స్

శుక్రవారం బంజారా హిల్స్ తాజా డెక్కాన్‌లో ఈనెల 23, 24న మీట్ అండ్ గ్రీట్ ప్రదర్శన ప్రీమియర్ కాస్మెటిక్ అండ్ సెలూన్ నిర్వాహకులు ఉమేష్ మధ్యాన్, మౌనిక మధ్యాన్, సుధా జైన్, నవీద్ కేశ్వానీ రిలీజింగ్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రదర్శన నగర అందాల అరుణావని కోరుకునే వారికి మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్ ప్రముఖ మేకప్ ఆర్టిస్టులు, ఇండస్ట్రీ స్పెషలిస్ట్ సెలూన్ల యజమానులతో సహా విశిష్ట అతిథులు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. అందాల ఔత్సాహికులకు, మీడియా ప్రొఫెషనల్స్‌కు, ఇండస్ట్రీ లీడర్లకు ఇది ప్రత్యేకమైన నెట్‌వర్కింగ్ అవకాశంగా భావించి రావాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

తెలుగు సాహిత్య సంపద అన్య భాషలలో అనువాదం కావాలి

భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఏం.వెంకయ్య నాయుడు



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు భాషలోని సాహితీ సంపద అన్య భాషలలోకి అనువాదం కావాలనీ ఇందువల్ల మన సాహితీవేత్తల ప్రతిభ విస్తృతంగా పరిచయం అవుతుందని భారత పూర్వ ఉప రాష్ట్రపతి డాక్టర్ ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. కొలక లూరి ఇనాక్ సాహిత్యం జీవితం ఇతర భాషల వారికి పరిచ యం కావాలని ఆయన సూచించారు. శ్రీత్యాగరాయ గాన సభ నిర్వహణలో జూబ్లీహిల్స్‌లోని వెంకయ్య నాయుడు కార్యాల యంలో తిరుపతిలోని పద్మావతీ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షురాలు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి తమ తండ్రి ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవిత చరిత్ర నాన్న తెలుగు గ్రంథం పార నంది నిర్మల హిందీ భాషలో అనువదించిన గ్రంథ ఆవిష్కరణ కార్య క్రమం జరిగింది. ముఖ్య అతిథిగా వెంకయ్య నాయుడు గ్రంధాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఇనాక్ కుమార్డు కొలకలూరి శ్రీ కిరణ్, సామాజిక సేవకులు వైకుంతం పాల్గొన్నారు.

ఓయూకు ఎన్నికల ఫీవర్

- అభ్యర్థులుగా, ప్రచారకర్తలు, విమర్శలుగా ఒక్క ఓయూ ఎన్నో రోల్స్..
- పొట్టకూటి కోసం కొందరు రాజకీయ భవిష్యత్ కోసం మరికొందరు
- బోసిపోయిన ఓయూ
- విద్యార్థులు పార్టీ పెట్టక పోవడమే చరిత్రాత్మక తప్పిదామా ?



నవతెలంగాణ-ఓయు

ఉస్మానియా విశ్వవిద్యాలయం తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమానికి కేరఫ్.. స్వరాష్ట్రం ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ఉద్యమ గడ్డ... ఇక ప్రస్తుతం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓయు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా వివిధ రూపాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తుంది.

అభ్యర్థులు, ప్రచారకర్తలుగా దూసుకుపోతున్న ఓయూ ఆణిముత్యాలు

బీఆర్ఎస్ పార్టీ నుండి ఓయూ పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు కొందరు పోటీల్లో ఉండగా, ఇక కాంగ్రెస్ ,బీజేపీ, పార్టీల నుండి ఓయూ విద్యార్థులు అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఆశించిన ఫలితాలు లేకపోవడంతో కొందరు పార్టీలు మారారు. మరి కొందరు హామీతో ప్రభుత్వం రాదా ? వస్తే ఏదో ఒక నామినేటెడ్ పోస్టు రాదా? లేక మన పనులు అవుతాయని గంపెడు ఆశలు పెట్టుకున్నారు.

మెండిచేయి..

కాంగ్రెస్, బీజేపీ పార్టీ నుండి ఎక్కువగా ఓయూ విద్యార్థు లు కొందరు సీట్లు ఆశించారు. చివర వరకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. గత్యంతరం లేక చివరిలో భారీగానే పార్టీలు మారారు. వీరికి ప్రధానంగా ఉద్యమ చరిత్ర, విద్యా అర్హతలు ఉన్న ఎన్నికలు ఖరీదు కావడంతో నిధులు లేవన్న ప్రధాన సాకుతో పాటుగా స్థానికంగా ఉన్న రాజకీయాల్లో పట్టు లేవని, మరొక వైపు వీరికి ఒక్కసారి సీటు ఇస్తే ఏకమవుతారని స్థానిక నాయకత్వం కూడా సీట్లు కేటాయించకుండా అడ్డుకు న్నారన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కొందరికి అన్ని అర్హతలు ఉన్న వీరిని ప్రత్యేక బాస్‌లు లేకపోవడంతో కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి సీట్లు కేటాయించకుండా నిరా కరించారు. దీనితో కొందరు పార్టీలు మారారు. ఇంకోకందరు స్వతంత్ర అభ్యర్థులు బరిలో వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ పార్టీలకు కొరకాని కొయ్యలుగా మారారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులు స్థానిక అభ్యర్థుల గెలుపు ఓటములు ప్రభావితం చేస్తున్నారు.

ఒక్క ఉస్మానియా ఎన్నో పాత్రలు..

ఓయూలో ఉన్న వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వారి వారి నియోజకవర్గ పరిధిలోని పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం, ఇంకొందరు పార్టీలు ఇచ్చిన ఎన్నికల బాధ్యతల్లో పాల్గొంటున్నారు. జనరల్ పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు వివిధ పార్టీలకు ప్రచారంలో కొందరు ప్రచారం కమిటీ కో ఆర్డినేటర్స్, కొందరు సోషల్ మీడియా ఇంచార్జ్ లు, మరి కొందరు పీఆర్ఓ లుగా, కంప్యూటర్ ఆపరేటర్స్‌గా, సోషల్ మీడియాలలో యాడ్స్ డిజైనర్స్ గా, ఫైనాన్స్ వ్యవహారాలు పర్యవేక్షణ లో, సర్వేలు చేస్తు, ఇక నోటిఫికేషన్స్ కూడా లేక పోవడంతో ఇలా అందివచ్చిన ఎన్నికలను ఆర్థిక వనరులుగా వినియోగించుకునే పనిలో ఉంటూ పొట్టకూటి కోసం పుట్టెడు బాధలు పడుతున్నారు. కొందరు విద్యార్థి నేతలు అయితే సీట్లు దక్కక పోవడంతో రాష్ట్రం ఏర్పాటు అయ్యాక విద్యార్థి సంఘాలు ప్రత్యేక పార్టీ పెట్టక పోవడం చరిత్రాత్మక తప్పిదం జరిగిందని దాని పర్యవసానం ఇలా విద్యార్థులు వివిధ పార్టీల నుండి టికెట్లు ఆశించించే భంగంపడ్డామని మరొక వైపు ఉద్యమ ఓయూ కూడా అన్ని రంగాల్లో పూర్వ వైభవాన్ని కోల్పోయి వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు మాత్రం ఓయూ పునర్వ వైభవం కోసం మరొక్కరు పార్టీ గెలుపు కోసం కొందరు ప్రత్యక్షంగా కొందరు చాపకింద నీరులా పనిచేస్తున్నారు.

ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్
- నేటి కేటీఆర్ రోడ్డు షో, సభలు

విజయవంతం చేయాలని విజ్ఞప్తి



నవ తెలంగాణ-ఓయూ

తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరో సారి ఏర్పాటు కావడం ఖాయమని, సికింద్రాబాద్‌లో తాము హ్యాట్రిక్ సాధించడం తథ్యమని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. శుక్రవారం సీతాఫలమండీలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీతాఫలమండీ, మెట్టుగూడ, బౌద్ధనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంద న్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించామని, కొన్ని పార్టీలు కేవలం ఎన్నికల సందర్భాల్లో మాత్రమే ప్రజల వద్దకు వస్తారన్నారు. పార్టీ కార్యకర్తల శ్రమ కారణంగానే సికింద్రాబాద్ ప్రాంతానికి రాష్ట్రంలో మంచి గుర్తింపు వస్తోందన్నారు. గతంలో కూడా సికింద్రాబాద్ నియోజకవర్గం వివిధ సంచలనమైన విజయాలను తమ పార్టీకి అందించిందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

కేటీఆర్ సభలకు భారీగా జన సమీకరణ

శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సికింద్రాబాద్‌లో నిర్వహించే రోడ్ షో, సభలకు భారీ ఏర్పా ట్లు జరపాలని పద్మారావు గౌడ్ కార్యకర్తలను కోరారు. నేటి సాయంత్రం 6 గంటలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడ్డగుట్టలోని రియో పాయింట్ కు చేరుకుంటారని, 25 వేల మంది ఆయనకు స్వాగతం పలికేలా జనాన్ని సమీకరించాలని పద్మారావు గౌడ్ కోరారు. అడ్డగుట్ట నుంచి మెట్టుగూడ, చిలకలగూడ చౌరస్తా ల మీదుగా మైలారగడ్డ ఎస్ వీ ఎస్ కూడలి వద్దకు సాయంత్రం 7 గంటలకు చేరుకొని రెండో సభలో ప్రసంగి స్తారని పద్మారావు గౌడ్ తెలిపారు. కనీసం 20 వేల మంది సభకు హాజరవుతారని తెలిపారు.రెండు సభలకు భారీగా జనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు జరిపుతున్నామని తెలిపారు.

డా.నజియా సుల్తానాకు ఐసిఎఐ ఇంటర్నేషనల్ రిసెర్చ్ అవార్డు

గతంలో పలు అవార్డ్సు.. పలువురు శుభాకాంక్షలు




నవ తెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డా.నజియా సుల్తానా ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా అవార్డును కైవసం చేసుకు న్నారు. ఎకనామిక్స్ కేటగిరీలో వెండి పతకాన్ని ఆమె దక్కించుకున్నారు. "స్వయం-ఆధారిత ఆర్థిక వ్యవస్థను సృష్టించడానికి ఇన్నోవేటివ్ ఎంటర్‌ప్రైజెస్‌ను ఇంక్యుబేటింగ్ చేయడంలో సపోర్టివ్ పాలసీ ఇంటర్‌వెన్షన్" అనే ఆమె పరిశోధనా పత్రానికి గాను నజియాకు ఈ అవార్డు దక్కిం ది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా తన ఇంటర్నేషనల్ రీసెర్చ్ అవార్డ్స్ 2023ని అక్టోబర్ 19న దుబాయ్‌లో నిర్వహించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకుల నుండి 162 ఎంట్రీలు వచ్చాయి. 15 పరిశోధన పత్రాలను అంతర్జాతీయ పరిశోధన జ్యూరీ ఎంపిక చేసింది. ఫైనాన్స్, అకౌంటింగ్, ఆడిటింగ్, ఎకనామిక్స్ టాక్సేషన్ అనే 5 కేటగిరీలలో కాంస్యం, వెండి, బం గారు 3 అవార్డులు అందిం చారు. 2022 సం.లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ టీచర్స్ అవార్డ్, గత సెప్టెంబర్ నెలలో ఐసిఎస్-ఎస్ఆర్ మెజార్ రిసెర్చ్ ప్రాజెక్టు సొంతం చేసుకున్నారు. ఐసిఎఐ ఇంటర్నేషనల్ రిసెర్చ్ అవార్డ్ 2023, ప్రస్తుతం నజియా ఓయూ డెరైక్టరేట్ ఆఫ్ క్యాబ్ కో ఆర్డినేటర్ గా సేవాలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె కోఠి ఉమెన్స్ కళాశాల కామర్స్ విభాగంలో పని చేస్తున్నారు. పలువురు అధ్యాపకులు, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసించారు.

తప్పుడు ఆరోపణలతో ఉద్యోగం నుండి తొలగించారని

వారసిగూడలో కుటుంబం ఆత్మహత్య..

స్థానికంగా విషాధచాయలు



నవతెలంగాణ-ఓయూ

బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని గంగపుత్ర కాలనీలో ఓ కుటుంబం ఆత్మ హత్య చేసుకున్న ఘటన వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం.. చిత్రకళ అనే మహిళ భర్త కొప్పుల సాయి కృష్ణ, కూతురు తేజస్విని (4)తో కలిసి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కర్నూలు జిల్లా, లక్ష్మీపురం గ్రామానికి చెందిన చిత్రకళ కుటుంబం ముషీరా బాద్, గంగపుత్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. తన చావుకు బీర్లా సైన్స్ సెంటర్‌లో పనిచేస్తున్న శ్యామ్ కొఠారి, గీతా రావు కారణం అంటూ గోడపై సూసైడ్ నోట్ రాసుకొని ఆత్మహత్య చేసు కున్నారు. తాను బీర్లా సైన్స్ సెంటర్‌లో పని చేస్తున్న ప్పుడు తప్పుడు ఆరోపణలు చేసి జాబ్ నుండి తొలగించారని నోట్‌లో పేర్కొన్నారు. అపాయింట్‌మెంట్ లెటర్, పే స్లీప్ అడిగిన పట్టించుకోలేదని, వాళ్ళు చేస్తున్న ఫ్రాడ్‌ను నిలదీసినందుకు తనను ఉద్యోగం నుండి తొలగించారని, ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్‌కు ఎన్నో సార్లు ట్వీట్ చేసిన పట్టించుకోలేదని గోడపై రాసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

కాంగ్రెస్ తీరు బాధాకరం..

ఓయూ జేఏసీ చైర్మెన్ మందల భాస్కర్



నవ తెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందని ఓయూ జేఏసీ చైర్మన్ మందల భాస్కర్ అన్నారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న తీరును చూస్తుంటే సిగ్గేస్తుందన్నాడు. తెలంగాణ ఉద్యమం కోసం 1969 లో విద్యార్థులు కొట్లాడి తే 369 మంది విద్యార్థులు బలిదానలు.. మలిదశ ఉద్యమ పోరాటం వరకు 2009లో దాదాపుగా 1200 మంది అమ రులైనారు. ప్రజా ఉద్యమాలు, లాఠీ దెబ్బలు, భాష్పవాయు ప్రయోగాలు, తెలంగాణలో ఉన్న అన్ని యూనివర్సిటీల విద్యార్థుల పైన కేసులు, జైలు జీవితాలు, ఎంతో మంది ఉద్యమకారుల అవయవాలు దెబ్బతింటే అప్పటికేంద్ర హెూం శాఖ మాత్యులు పి. చిదంబరం 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభిస్తున్నామని చెప్పడం ద్వారా ఎంతోమందికి సంతోషం అనిపిం చింది. కానీ సీమాంధ్రు ల ఉద్యమం ద్వా రా ఇచ్చినటువంటి ప్రకట నను వెనుక తీసుకోవ డం ద్వారానే ఇంత మంది ఉద్యమకారులు, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం కోసం బలైయినారు. అమరవీరుల కన్న తల్లుల కడుపు కోతను మిగిల్చిన మీరు ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఎలక్షన్ల పేరు మీద మేము చేసింది తప్పు అని ప్రకటన చేయడం చాలా విడ్డూరమన్నారు. తెలంగాణ ప్రజానీకం గమనిస్తుంద న్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ పార్టీలకు తెలంగాణ ప్రాంతంలో అడ్రస్ లేకుండా చేయడమే మా లక్ష్యమని, చిదంబరం, మన్మోహన్ సింగ్‌లు, సోనియాగాంధీలాంటి వాళ్ళు ఎంతమంది వచ్చిన, అభివృద్ధి సంక్షేమ పథకాలతోటి, విద్య, వైద్య రంగాలలో అనేక సదుపాయాలు కల్పించేటువంటి పార్టీ బీఆర్ఎస్సే అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఆలోచ న చేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

ఘనంగా బాలునేత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు, విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాలునేత జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ శంభీపూర్ రాజు, స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కె.పి. వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్‌ల నివాసాలకు వెళ్లి ఆయన కలిశారు. ఈ సందర్భంగా వారు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సామాజికంగా, రాజకీయంగా, ప్రజా సేవలో ఎదగాలని ఆకాంక్షించారు.

గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించాలి



● **కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీకే ఉండాలని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఎస్‌పీ అభ్యర్థి సంజీవ రావుకు ఓటు వేయాండి



● **రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అభ్యర్థి సంజీవ రావు కు మద్దతుగా ,బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్, కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌లోని బీఎస్పీ కార్యాలయంలో అభ్యర్థి సంజీవ రావుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ ఇంటింటికీ బీఎస్పీ గడప గడపకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నినాదాలు చేరాలన్నారు. ఎనబై శాతం ఉన్న ఎస్సీ ,ఎస్టీ బీసీలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతును ఇస్తు వెనకబడ్డ సబ్బండ వర్గాలు అన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అండగా నిలిచయన్నారు. 10 సంవత్సరాలుగా కొనసాగుతున్న కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని, బహుజనులు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని అందుకే ప్రజలు బీఎస్పీ పార్టీ వైపు చూస్తున్నారని అందుకే బీఎస్పీ అభ్యర్థి సంజీవ రావుకే ప్రజలు మద్దతు ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. అలాగే సంజీవరావు మాట్లాడుతూ తనకు బీఎస్పీ తరఫున బి ఫార్మ్ ఇచ్చి ప్రోత్సహించిన ,బీఎస్పీ అధినేత్రి మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి బహుజనులకి రాజ్యాధికారం దక్కలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా తనకు కూకట్ పల్లి బీఎస్పీ అభ్యర్థిగా టికెట్ కేటాయించి ప్రోత్స హించారని కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరినట్టుగా బహుజనులు శాసన సభలో అడుగు పెట్టి బహుజనులకు న్యాయం జరగాలని ఉద్దేశ్యంతో,అన్ని జనరల్ స్థానాల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు టికెట్‌లు కేటాయించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డేనియల్, నారన్ రాజు, కుమార్, మహేష్ ,ప్రమోద్, రామకృష్ణ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సూపర్ మాక్స్ కంపెనీ ఉద్యోగులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని శుక్రవారం కలిశారు. శాలువాతో సత్కరించి, ఉద్యోగులకు న్యాయం చేస్తామంటూ మంత్రి కేటీఆర్ చేసిన ప్రకటన పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క కార్మికుడికి కూడా అన్యాయం జరగనివ్వమని ఎందుకంటే సీఎం కేసీఆర్ కార్మిక పక్షపాతి అని అన్నారు. తమ భవిష్యత్తుకు భరోసానిచ్చే బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయని అందించాలని కోరారు. అనంతరం సూపర్ మాక్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ మా బ్రతుకులను కంపెనీ యాజమాన్యం చిన్నాభిన్నం చేస్తూ ఉన్న ఫలానా ఉద్యోగులను తొలగించడంతో రోడ్డున పడ్డామన్నారు. మా ఆవేదనను గుర్తించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభుపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ల ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌ని కలిసి మా గోడును వెళ్లబుచ్చామని, మా బాధలపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని సూపర్ మాక్స్ కంపెనీ ఉద్యోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ మ్యాక్స్ కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ల సంఘం నాయకులు బిపిన్ సక్సేనా ఆధ్వర్యంలో పలువురు యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ శుక్రవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం డిగ్రీ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులకు అవసరమయ్యే గ్రంథాలయాల ఏర్పాటు వంటివి మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు జగదీష్, శ్రీనివాస్, శివ, బలరాం, రవి, శరత్, శ్రీకాంత్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: రాష్ట్రంలోని వడ్డెర కులస్తుల సంక్షేమం, వారి అభ్యున్నతి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమైందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శుక్రవారం వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో గాజుల రామారం డివిజన్ పరిధి గాజుల రామారం వెంకటేశ్వరా గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ వడ్డెర సంఘం" ఆత్మీయ సమ్మేళన "కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ సామాజికవర్గంలోని వడ్డెర కులస్థుల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. బీసీ బంధు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు, సేవకుడు సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలోని బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా చరిత్రలో నిలిచే విధంగా చేయాలని అందుకు కార్యకర్తలు కంకణ బద్ధులై పని చేయాలని సూచించారు. నినవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్(3) పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పిట్ల మల్లేష్, గండయ్య, ఎర్ర లక్ష్మయ్య, మంజునాథ్, రేపన్ గిరిబాబు, హనుమయ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ జనతా నగర్‌లో శ్రీకాకుళం నుండి బతుకుదెరువు కోసం ఇక్కడికి వలస వచ్చిన, ఎం.సీతారామ్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతు మరణించారు. సమాచారం తెలుసుకున్న కూకట్ పల్లి యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి సలీం, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్‌కి విషయాన్ని తెలియజేయడంతో, ఆయన వెంటనే ఆయన కుమారుడు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్‌ని ఆదేశించడంతో, వెంటనే వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చినా అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు.



మెగా జాబ్ మేళాకు...మంచి స్పందన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్లేస్మెంట్ విభాగం, మ్యాజిక్ బస్సు ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు మంచి స్పందన వచ్చింది. సుమారు102 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి హజర్తై, తమ పేరును నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిగ్రీ పాసైన, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ప్లేస్‌మెంట్‌లో సెల్‌లో తమ పేరు నమోదు చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందారు. అట్టి 45 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమ నిర్వాహక కన్వీనర్ డాక్టర్ జి ఎస్ జగన్, మ్యాజిక్ బస్సు ఇన్‌చార్జ్ ఇస్మాయిల్‌తో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజు, డాక్టర్ ఈ.బ్రిజేష్, డాక్టర్ ఏ.చంద్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఇంకెన్నాండ్లు మీ కుటుంబ పాలన కేసీఆర్



▸ **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినిపల్లి డివిజన్‌లో సిండికేట్ బ్యాంక్ కాలనీ యాదవ్ బస్తీ, కుమ్మరి బస్తీ, పాతబస్తీ, మల్లికార్జున కాలనీ, బడా గూడ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరావు ప్రచారం నిర్వహించారు. బండి రమేష్ రాకతో ఓల్డ్ బోయినపల్లి వాసులు ఇంటింటా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంలో కాలనీవాసులు వారి సమస్యలను తెలిపారు. అలాగే వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్స్ రాలేదని, డ్రయినేజీ వ్యవస్థ, సరిగ్గా లేదని, త్రాగునీటి లైన్‌లో డ్రయినేజీ వాటర్ కలుస్తున్నా పట్టించుకునే నాథుడు లేడని అన్నారు. అంతే కాకుండా అప్పులు చేసి పిల్లలను చదివించుకుంటామని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకుల అరాచకమైన పాలన చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబ పాలన, గడీల పాలన చేస్తున్న కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం దురదృష్టమన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నట్టు మన అవసరాలను అడ్డుపెట్టుకుని పిల్లల జీవితాలను తాకట్టు పెట్టి కమిషన్లకు కక్కుర్తి నాణ్యతలేని ప్రాజెక్టులను నిర్మాణం చేసి దోచుకున్నారని అన్నారు. హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, అరుణ రెడ్డి, భగవంతరెడ్డి, అశోక్, షాషు, అత్తర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఏఆర్ఈ కళాశాలలో అమృత్ కాల్ విజన్ పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో అమృత్ కాల్ ఇండియా విజన్ 2047 పై శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లాజిస్టిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ప్రముఖ డా.మహేష్ వై రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మన భారతదేశం అని దేశ పురోగతిలో యువత పాత్ర కీలకమని అమృత్ కాల్ లో భాగంగా అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలను నేటి ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ఈ అవకాశాన్ని ప్రతి యొక్క యువత ఉపయోగించుకోవాలన్నారు. 2047 నాటికి భారతదేశ అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళిక విజన్ గురించి ఆయన చర్చించారు. అమృత్ కాల్ ఉద్దేశ్యం భారతదేశ పౌరుల జీవితాలను మెరుగుపరచడం. గ్రామాలు, నగరాల మధ్య అభివృద్ధిలో విభజనను తగ్గించడం సాంకేతికతను పెంపొందించుకోవడం దేశ అభివృద్ధి దీర్ఘకాలిక లక్ష్యాలు ఆకాంక్షల గురించి మాట్లాడారు.విజన్ దృష్టి సాధారణంగా ఆర్థిక అభివృద్ధి, సామాజిక సంక్షేమం, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ ఇతర రంగాలను కలిగి ఉంటుంది. పౌరులకు, ముఖ్యంగా యువతకు, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి, వృద్ధికి ఉద్యోగాల కల్పనకు స్థూల-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి బలమైన ప్రోత్సాహాన్ని అందించడానికి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అమృత్ కాల్ విజన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభివృద్ధి యొక్క ప్రయోజనాలు అందరికీ అందుబాటులో ఉండే సంపన్నమైన సమ్మిళిత భారతదేశాన్ని ఎలా సృష్టించాలో అతిథి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూత్రధారులు, పీఠాధిపతులు, కళాశాల పలు విభాగాల అధిపతులు, కార్యక్రమ సమన్వయకర్త విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం..కారు గుర్తుకు ఓటు వేయండి



▸ **మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అల్వాల్ డివిజన్ రాజీవ్ వీకర్ సెక్షన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంగళ హారతి నిచ్చి ఆయనకు స్వాగతం పలికారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే ఆయా సమ స్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాను గెలిచిన వెంటనే మల్కా జిగిరి నియోజకవ ర్గంలో మౌలిక సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి శ్రీధర్ గౌడ్, శేఖర్ గౌడ్, ఢిల్లీ పరమేష్ మల్లేష్ గౌడ్, జ్యోతి గౌడ్, మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: వచ్చే ఎన్నికలలో ప్రజలందరూ కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆమె ,డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, కమ్మెర బస్తీ, పాత యాప్రాల్‌లో ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే అందరూ కారు గుర్తుకి ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో డివిజన్ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆయన సతీమణి మమతా రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. అల్వాల్ డివిజన్ శాంతి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆమె ,డివిజన్ పరిధిలోని హరిజన బస్తీ, ఓల్డ్ ఆల్వాల్‌లలో ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని ఇది గమనించి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మల్కాజిగిరి: బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మల్కాజిగిరిలోని ప్రతి కుటుంబంకు చేరాయని ప్రతి ఒక్కరు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిద్దామని మల్కాజిగిరి చికెన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజు అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి చికెన్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, ఉద్యమకారుడు జేఏసీ వెంకన్నలతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి మల్కాజిగిరిలోని చికెన్ షాప్స్ ఓనర్స్‌ను కలుస్తు, కరపత్రాలను పంపిణీ చేస్తూ, స్టిక్కర్‌లను అంటిస్తూ ప్రచారమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి, మర్రి రాజశేఖర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చికెన్ షాప్స్ సభ్యులు విజయ్, యాప్రాల్ శ్రీనివాసరెడ్డి, నరేష్, కొండల్, తిరుపతి రెడ్డి, ఖాసీం భాయ్, కన్నా, శ్యాంబాయ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం డివిజన్ షాపూర్ నగర్ ఎంజెఎస్ గార్డెన్స్ శుక్రవారం తెలంగాణ ఎరుకల సంఘం గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎరుకల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద హాజరవగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసిఆర్ పాలనా కొనసాగించారని, వారి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ప్రగతి సాగిస్తున్నారన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా ఎరుకల కులస్థుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభిచనున్నామన్నారు. ఎరుకల అభివృద్ధి కోసం 60 కోట్ల నిధులతో ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ముచ్చటగా మూడవ సారి ఏర్పడే ప్రభుత్వంలో ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర అధ్యక్షులు కూతాడి రాములు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాస్తపురం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బిజిలి ఎల్లేష్, సంఘ సభ్యులు కూతాడి రవి కుమార్, కేసారం మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ఎంటి పోచయ్య, కేసరం నాగులు, అంగిడి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని భక్షిగూడ కాలనీలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు శుక్రవారం గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాలనీ వాసులను చిరునవ్వుతో పలకరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. కారు గుర్తుకే ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు హరినాథ్ రెడ్డి, సత్తిరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, భూపాల్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రత్నమాల, భారతి, గంగా రెడ్డి, బాబు, సూర్యప్రకాష్ రెడ్డి, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

మార్పు కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరిక

- ప్రలోభాలకు లొంగే వ్యక్తులం కాదు
- బలహీన వర్గాల నేతలపై నిందలు వేస్తే సహించేది లేదు
- మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం
- కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ, మార్పు కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామనీ, తాము ప్రలోభాలకు గురయ్యే వ్యక్తులం కాదనీ, బోడుప్పల్ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహరెడ్డితో కలిసి మాట్లాడారు. బోడుప్పల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఏకపక్ష ధోరణిలో నడుస్తుందన్నారు. వ్యవస్థ ప్రయోజనాల కంటే వ్యక్తి ప్రయోజనాలే ఎక్కువయ్యాయన్నారు. పాలక వర్గంలో ఎలాంటి అనుభవం లేని వ్యక్తిని మేయర్ చెయ్యడం వలన జరగాల్సిన అభివృద్ధి ఆశించినంతగా జరగలేదన్నారు. దీనిపై అధికార పార్టీలో ఉండి కూడా అనేక సార్లు ప్రశ్నించామని తెలిపారు. కార్పొరేషన్‌లో లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని దాని పై ప్రశ్నిస్తే నీకేందుకు అంటూ తనను సముదాయించేందుకు ప్రయత్నాలు చేశారని అన్నారు.

ప్రలోభాలకు లొంగే వ్యక్తులం కాదు..

బీఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆ పార్టీ నేతలు చేసిన ఆరోణలు చేసిన విధంగా తాము ఎక్కడ ఉన్నా ఎవ్వరి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకున్న చరిత్ర తమది కాదన్నారు. అసలు ప్రలోభాలకు లొంగే వ్యక్తులం కాదని అన్నారు. గతంలో మేయర్ సీటు ఇప్పించినందుకు, డిప్యూటీ మేయర్ ఇప్పించినందు మీరు డబ్బులు తీసుకున్నారని తాను ఒక్క రూపాయి కూడా ఆశించలేదన్నా రు. దీనిపై ప్రమాణం చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ సవాలు చేశారు. బలహీన వర్గాల నేతలపై ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. మేం వ్యక్తిత్వం ఉన్నవాళ్లమని ఆత్మగౌరవాన్ని అమ్ముకునే స్థితిలో లేమన్నారు.

వజ్రేష్ యాదవ్ గెలుపునకు నిరంతరం శ్రమిస్తాం..

బోడుప్పల్ గ్రామ వాసికి మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకుంటామని తెలిపారు. మేడ్చల్ గడ్డప కాంగ్రెస్ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతి అందిస్తామన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్‌తో పాటు అన్ని ప్రాంతాలలో తిరిగి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, కార్పొరేటర్ జంగయ్య యాదవ్, నాయకులు వెంకటేష్ యాదవ్, అసర్ల బీరప్ప, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత యాదవ్, గందే విశ్వం, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లను స్థానికులకు ఎందుకు ఇవ్వలేదు



- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం
- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను స్థానికులకు ఎందుకు ఇవ్వలేదని మంత్రి మల్లారెడ్డిని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నాగారం నుంచి ఘట్కేసర్ వరకు, చర్లపల్లి నుంచి కరీంగూడ వరకు రోడ్డు వెడల్పు పనులు ఎందుకు చేయలేదని మంత్రిని ప్రశ్నించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్ల సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తా రోకోలు చేశామని గుర్తు చేశారు. మల్లారెడ్డి కళాశాలలు పెట్టుకోడానికి అనుమతి ఉంటుంది కానీ మేడ్చల్లో డిగ్రీ కాలేజీ పెట్టడానికి మాత్రం అనుమతి రావట్లేదంటే దాని వెనకాల ఉన్న మతలబ్‌ను ప్రజలు ఆలోచించాలన్నారు. తన స్వార్థం కోసం తప్పా.. ప్రజల బాగోగుల కోసం మల్లారెడ్డి ఆలోచించట్లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఓటుతో మల్లారెడ్డికి బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్ ,కౌన్సిలర్ పంబల్ల సరితా రమేష్, నాయకులు పొట్ట శ్రీశైలం ,భూమయ్య యాదవ్ ,బాలరాజ్ యాదవ్ రామరం నర్సింహ్మా గౌడ్ ,మహిపాల్‌రెడ్డి, సోమిరెడ్డి, ఓం ప్రకాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని బాబానగర్, దుర్గానగర్, కాలనీలల్లో ఓటర్లను కోరారు. సంక్షేమ పథకాలు వివరిస్తూ, స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి వివరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

ముస్లింలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ముస్లింలకు ఎన్నికల మ్యానిఫెస్టోను పంపిణీ చేశారు. శుక్రవారం ముస్లింలకు కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వికలాంగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



- బండారి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని తీర్మానం

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ వీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉప్పల్ వికలాంగుల నాయకులు వెంకట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ వికలాంగుల ఆత్మీయ సమ్మేళనానికి ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, రాష్ట్ర వికలాంగుల చైర్మెన్ వాసుదేవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ గొల్లూరి అంజయ్య, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు యాదగిరి, జగదీశ్, నాగలక్ష్మి, అంజుమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు పెద్దపీట వేసి ఆదుకున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అన్నారు. ఐదు లక్షల 40 వేల మంది వికలాంగులకు ప్రభుత్వం పెన్షన్లు ఇస్తుందన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత రూ.6016 పెంచుతానని కేసీఆర్ భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర వికలాంగుల చైర్మెన్ వాసుదేవరెడ్డి వికలాంగుల పక్షాన బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో వికలాంగులు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మల్లెల జ్యోతికృష్ణ



నవతెలంగాణ-మేడ్చల్

మండల పరిధిలోని పూడూరు గ్రామ వార్డు సభ్యులు మల్లెల జ్యోతికృష్ణ శుక్రవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ జిల్లా నాయకుడు రొండ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మల్లెల జ్యోతికృష్ణ మాట్లాడుతూ..వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు మాత్రం భూకబ్జాలు చేస్తూ రాజకీయ ఆధిపత్యం కోసం పోరాటాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాసేవ చేయడానికి వచ్చిన తనకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా, వార్డు అభివృద్ధికి సహకారం అధించడం లేదన్నారు. ఆర్.మల్లారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రాన్ని, గ్రామాలను దోచుకోవడానికి బీఆర్ఎస్ ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించడానికి ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడిన వారిని పక్కన పెట్టి భూ కబ్జాదారులను పోషించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చెర్మెన్ సత్యనారాయణ, నాయకులు అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

రూ.10 లక్షల హవాలా సొత్తు స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో
నగరంలో పోలీసులు హవాలా సొత్తును స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. శుక్రవారం సీఐ రాజునాయక్‌తో కలిసి డీసీపీ నితికా పంత్ తెలిపిన వివరాల మేరకు ఉప్పల్‌కు చెందిన వీ.చంద్రశేఖర్, ప్రభాకర్‌లు ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న నిందితులు కమిషన్ తీసుకుని హవాలా దందా నడిపిస్తున్నారు. షాహినాథ్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హవాలా డబ్బులు తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరిని ఆపారు. తనిఖీ చేయగా వారి వద్ద రూ.10లక్షల నగదును గుర్తించారు. వారి నుంచి నగదుతోపాటు రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు.

కీసరలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



నవతెలంగాణ-కీసర
కీసర మండల కేంద్రంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో విసుగు పోయిన ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తటకం వెంకటేష్, తటకం ఉమాపతిశర్మ, స్వప్నవిజయ్‌రెడ్డి, నర్సింహ్మ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత మహిళ అదృశ్యం..కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్
ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వివాహిత మహిళ అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ కార్పొరేషన్ డెంటల్ కాలేజీ సమీపంలోని శాంతినగర్‌కు చెందిన ఇరగదింట్ల నవీన్ భార్య కేత అలియాస్ శ్వేతతో కలిసి నివాసముంటున్నాడు. గురువారం కేత అలియాస్ శ్వేత (20) ఇంట్లో ఎవరూ లేని సమయంలో బటయకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భర్త నవీన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ గడ్డపై పుట్టిన నటరత్నం కాంతారావు



నవతెలంగాణ-కల్చరల్
నాడు మహా మహులైన అక్కినేని నాగేశ్వర రావు, నందమూరి తారక రామారావు తో సరివుజ్జీ గా వివిధ పాత్రలలో నటించిన కాంతారావు తెలుగు సినీ పరిశ్రమలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఆయన తెలంగాణ గడ్డ పై పుట్టిన నట రత్నం అని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సీ.పార్థసారథి అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై భారత్ కల్చరల్ అకాడెమీ, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మధు రం సాంస్కృతిక సంస్థ నాటి తెలుగు సినీ కథా నాయకుడు కాంతారావు శత జయంతి ముగింపు వేడుక జరిగింది. నాగబాల సురేష్ కుమార్ అధ్యక్షత వహించిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్థ సారథి ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్మించిన కళా ప్రపూర్ణ కత్తి కాంతారావు లఘు చిత్రం వీడియో సీ.డీని ఆవిష్కరించి మాట్లాడారు. కాంతారావు ప్రజల అభిమాన నటుడనీ కానీ ఆయ నను ప్రభుత్వాలు పట్టించుకోక పోవటం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ నటి రోజా రమణి తమ మాటల్లో కాంతారావుతో తనకున్న అనుబంధం గుర్తు చేసుకున్నారు. నటుడు అశోక్ కుమార్ కాంతారావు వెండి తెర నారదుడు కాగా తాను బుల్లి తెరపై నారద పాత్రతో పేరు పొందానని గుర్తు చేసుకున్నారు.వీ.వీ.కే.ప్రైవేట్ లిమిటెడ్ సీ.ఎం.డీ విజయ కుమార్, నటులు చల పతి రాజు, సుబ్బరాయ శర్మ, సినీ జర్నలిస్ట్ ప్రభు, కాంతారావు కుమారులు రాజా,ప్రతాప్ తదిత రులు పాల్గొన్నారు అనంతరం భాస్కరుని సత్య జగదీష్ రచించి దర్శకత్వం వహించిన కత్తి కాంతా రావు నాటకం సాయి సంతోషి నాట్యమండలి(స్టేషన్ ఘనపూర్) వారు ప్రదర్శించారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-శామీర్‌పేట
కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ గౌటే నర్సింహులు, బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు సింగం నర్సింగ్‌రావు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు మాడమైన సత్యనారాయణ, గ్రామ నాయకుడు మర్యాల వెంకటేశం గుప్తా, కొమ్ము వేణు గోపాల్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



ఈ కార్యక్రమంలో ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, ఎంసీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, లక్ష్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కటికెల వైద్యనాథ్, మండల సీనియర్ నాయకులు నేమూరి విష్ణు గౌడ్, మండల కోశాధికారి వీరేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే అందరికీ న్యాయం



నవతెలంగాణ-మేడ్చల్
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని గ్రామ అధ్యక్షుడు మద్దుల మాధవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మైసమ్మగూడలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మద్దుల మాధవ్‌రెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన చామకూర మల్లారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. తన కళాశాల ద్వారా ఎంతో మందికి విద్యను అందిస్తున్నాని గొప్పలు చెప్పుకునే మల్లారెడ్డి ఎంత మంది విద్యార్థులకు ఉచితంగా సీట్లు కేటాయించారో చెప్పాలన్నారు. ఈసారి మేడ్చల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకే అందరి చూపు కాంగ్రెస్ వైపు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుంకరి శంకర్, గ్రామ ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యుడు సుంకరి కృష్ణ, నాయకులు సిహెచ్.శంకర్, సత్య, సురేందర్, మల్లేష్, రమేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



- సిజేరియన్ డెలివరీలను తగ్గించాలి
- సిబ్బంది సమయపాలన పాటించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో
కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్), ఏఎన్‌సీ (యాంటెనాటల్ కేర్), ఫార్మసీ, స్టాక్ రిజిస్టర్‌లను ధ్రువీకరించారు. అనంతరం పీడీకే వైద్యాధికారులు, సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రత్యేక పర్యవేక్షణ, ఎన్‌సీడీ నిర్ధారణ, నిర్వహణ కోసం అనుసరించాల్సిన ప్రమాణాలను తెలిపారు. సాధారణ డెలివరీలను ప్రేరేపించడానికి, ప్రాధాన్యత ఇవ్వడానికి, సిజేరియన్ సెక్షన్ డెలివరీలను తగ్గించడానికి, సరైన రికార్డ్ కీపింగ్, ఆన్‌లైన్ అప్‌డేట్‌లను నిర్ధారిస్తూ అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్, ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్), ఏఎన్‌సీ (యాంటెనాటల్ కేర్) స్క్రీనింగ్‌లను మెరుగుపరచాల తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు.

జోరుగా కాంగ్రెస్‌లోకి చేరికలు



- తగ్గిన బీజేపీ, బీఆర్ఎస్ జోరు
- మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్
అధికార బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వరుస చేరికలతో కారు, కమలం జోరు తగ్గిందని ఘటకేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డి గూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ఇంటం శ్రీనివాస్, సర్దార్ పటేల్ యూత్ సభ్యులు, మహిళలను దాదాపు వంద మందిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఘట్కేసర్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఖాళీ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త ఆరు గ్యారంటీలపై ప్రజలలో అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. పదేండ్లుగా బీఆర్ఎస్ ఆగడాలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, పోటీయే లేదు అని మేకపోతు గాంభీర్యం ప్రకటించిన మల్లారెడ్డి, నేడు మాటలు తడబడు తున్నాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సగ్గు అనిత శ్రీనివాస్, కౌన్సిలర్లు కడుపోల్ల మల్లేష్, రవీందర్, నాయకులు ఖయ్యూం, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, సంజీవరెడ్డి, రాజు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Vanasthalipuram Branch, Hyderabad is dealing with financing business in the course of business, **Sri.Dandu Hemalatha S/o.Late Dandu Satyanarayana** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e.,

Item: All that the Undivided 3/4" Share of the Residential House No.2-4-63/2, PTI No.1160201679, (Old H.No.2-4-23), on plot No.23,In Survey No.132/1, admesuring 200.00 Square Yards or 167.20 Sq. Mtrs, consisting with built up area of 1129.5 Square Feet in Ground Floor and 1129.5 Square Feet in First Floor Total 2259 Square Feet With RCC roof, Situated at **"RAMALINGESHWARA NAGAR, MACHA BOLARUM** Vilage. Under Greater Hyderabad Muncipal Corporation, Alwal Circle, Alwal Mandal, Medchal-Malkajgiri District, and Bounded as follows.

NORTH :25" Wide Road
SOUTH :House ON PLOT NO.30
EAST :20"-"0" Wide Road
WEST :House ON PLOT NO.22

towards security for the loan availed by her. If any person or persons having any claim, night, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transactions

S.SRINIVAS RAO
ADVOCATE
H.No.2-19-79/A/10/A
Balaji Enclave Extn, East
Kalyanpur,Uppal,Hyderabad-500 039, Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE-CUM-II ADDITIONAL FAMILY JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
I.A.NO.1035 OF 2023
IN
O.S.NO.1166 OF 2017

BETWEEN:
PALLAPU RAVINDER
And others
.....PETITIONERS/ PLAINTIFFS
AND
PALLAPU CHANDRAIAH
And others
.....RESPONDENTS/ DEFENDANTS

To,
R/D-4. Puvvada Ashalatha, D/o Madhusudhan Rao, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.9, Sri Balaji West County, Nizampet, Ranga Reddy District.

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above petition to pass final decree in pursuance of the Preliminary Decree and Commissioner Report by allotting 1/5th share each to the Petitioners in the eastern side of the land admeasuring Ac.0.31 Gts in Sy.No.131/AA, situated at Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District and bounded on **North:** Land in Sy.No.131/Part, **South:** Land in Sy.No.132, **East:** Land in Sy.No.132 Part, **West:** Sy.No.147. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Petition and the matter is posted to **05.12.2023 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.FRANCIS,
Advocate
, Plot No.129, SBH Colony II Venture,L.B.Nagar, Hyd- 74.

Form No. 2 Summons for Settlement of Issues (Order V Rules 3 and 5 of C.P.C.)

INTHE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :SECUNDERABAD
O.S.No. 180 of 2023

BETWEEN:
Kaipa Sunitha & Anr
....Plaintiffs
AND
The Tahsildar, Marredpalli Mandal & Anr.
.....Defendants

To
D-1.The Tahsildar, Marredpalli Mandal, Tukaram Gate Main Road, Tarakram Nagar. Secunderabad-500026, Telangana
D-2 .All Concerned

WHEREAS, the above-named Plaintiffs have filed a suit for Declaration. The said suit is coming for your appearance. You are hereby ordered to appear before this Court on **12.12.2023 at 10:30** Hrs before the Hon'ble Court either in person or through a duly appointed pleader. Failing which, the said suit will be heard and determined exparte.

(BY THE ORDER OF THE-COURT)
NARAYANDAS SANJAY
ADVOCATE
312, My Home Madhuban Apartments, Srinagar Colony Road, Yellareddyguda, Hyderabad-500073, Telangana
Mob.No.7601090381
Email ID:advsanjaynarayandas @gmail.com
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE-CUM-II ADDITIONAL FAMILY JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
I.A.NO.1034 OF 2023
IN
O.S.NO.1166 OF 2017

BETWEEN:
PALLAPU RAVINDER
And others
.....PETITIONERS/ PLAINTIFFS
AND
PALLAPU CHANDRAIAH
And others
.....RESPONDENTS/ DEFENDANTS

To,
R/D-4. Puvvada Ashalatha, D/o Madhusudhan Rao, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.9, Sri Balaji West County, Nizampet, Ranga Reddy District.

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above petition to appoint an Advocate Commissioner to divided Plaint Schedule Property by metes and bounds with the help of surveyor from the office of Asst.Director Survey and Land Records, Ranga Reddy District or from the office of MRO, Serilingampally Mandal by allotting 1/5th share each to the Petitioners/ Plaintiffs in the eastern side of the land admeasuring Ac.0.31 Gts in Sy.No.131/AA, situated at Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District and bounded on **North:** Land in Sy.No.131/Part, **South:** Land in Sy.No.132, **East:** Land in Sy.No.132 Part, **West:** Sy.No.147. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Petition and the matter is posted to 05.12.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.FRANCIS,
Advocate
Plot No.129, SBH Colony II Venture,L.B.Nagar, Hyd- 74.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 1807 OF 2023

Between:
ICICI BANK
Rep.by its Authorized Officer, Hyderabad.
... Plaintiff
And
MOHD ABDUL RAZAK
... Defendant

To
MOHD ABDUL RAZAK, H.No: 11-4-61/1/3, Chilkalguda, Seethapalmandi, Hyderabad. 500061
...Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 23.11.2023. You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 23.11.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

"By Order of the Court"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1, No 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad - 500 016.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DIST, AT: CHEVELLA
O.S.NO. 543 OF 2022

BETWEEN:
Madi Srinivas Reddy
--- PLAINTIFF
AND
Madi Bal Reddy and others
--- DEFENDANTS

To,
1. (D-8) - Venkata Narasinga Rao, S/o Satyanarayan Rao, aged about 47 years, Occ:Business, R/o Flat NO.118,Endecos County, Czech Colony, Sanath Nagar,Hyd-18,
2. (D-9) - Thota Giridhar, S/o T. Durgaiah, aged about 63years, Occ: Business, R/o Flat No.503, Krishe Meadows Apartment, Srinagar Colony, Hyderabad,

Sir,

Please take Notice/Summons that the above-named Plaintiff has instituted a civil suit against you and others for Perpetual Injunction before the Senior Civil Judge Chevella vide bearing OS No.543 of 2022 in respect of plaint schedule described suit property i.e., land to an extent of Ac.2-0217 guntas in Sy.No.45/AA1/1 situated at Aziz Nagar village, Moinabad Mandal, R.R.District. In the above suit, you are arrayed as Defendant No.8 & 9 and the above case is posted on 23-11-2023 for your appearance.

Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 23-11-2023. Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy
Advocate.
Ph: 98495 23948
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda,Jagir Muncipal Corporation, R.R.Dist.
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE III SR, CIVIL JUDGE CITY CIVIL COURT AT : SECUNDERABAD
E.P.No. 07 OF 2021
IN
ABR/CF/NO.539 OF 2017

Between:-
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd.
.....Decree Holder
And
Mrs.T.Prameela & Others.
.....Judgement Debtors.

To
Mr.M.Srinivas, S/o.M.Narsaiah, R/o.Wholesale Vegetable Business, Bowenpally Market, Shop No.A-27/2, YSR, Bowenpally Market, Secunderabad.
.....JD.No.05

Please take notice that the above E.P. is filed aganist you for recovery of Rs. 72,37,755/- (Rupees Seventy Two Lakh Thirty Seven Thousand and Seven Hundred and Fifty Five Only) and the same posted to: 30/11/2023 for your appearance in the court at 10.30 a.m. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
Mr.M.Rahul & A.Lavan Kumar
ADVOCATE FOR DECREE HOLDER,
Flat No.405, B-block, Mahalaxmi Estates, Nizampet Road, Kukatpally, Hyderabad

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE, MEDCHAL- MALKAJGIRI DISTRICT, AT::MALKAJGIRI
G.W.O.P.NO. 85 OF 2023

Between:
1. Smt.S.Haritha, W/o. Late. N.Satish Kumar, Aged about 41 Years, Occupation House wife: R/O. P.No.52, Greenpark Enclave, Kapra,Kapra Mandal Medchal Malkajgiri Dist.- 500062.
2. S.Pramodan, S/o. Late.N.Satish Kumar, Aged about 15 Years, Occupation Student:R/O. P.No.52, Green park Enclave, Kapra, Kapra Mandal,Medchal Malkajgiri Dist-500062.(Being Minor represented by his mother Smt.S.Haritha).
..Petitioners
AND
All Concerned ... Respondents

Whereas the Petitioners above named filed the case against the Respondents herein to grant permission to sell the Minor son viz. S.Pramodan S/o Late. N. Satish Kumar property minor Share 80 Sq.yds out of Total 160Sq.yds, on Plot Nos.7 & 8 in Sy.No.665 situated at Panchasheela Enclave, Mallapur, Presently Kapra Mandal, Medchal Malkajgiri Dist,.,and the same was posted to 06/12/2023. The "ALL CONCERN" are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

By the order of the Honble Court
Sd/-
Malladi Surya Prakash
Advocate,
H.No.6-257/A, Sunshine Colony, Dammaiguda Keesara Mandal, Medchal Malkajgiri District, 500083,Telangana.

IN THE COURT OF THE HON'BLE MACT CUM XI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.P.NO 264 of 2023

Between:
V. Bodi and another
.....petitioner
AND
Janga Reddy Sama and others
.....Respondents

To,
R1
R1.Janga Reddy Sama S/o S.Papi Reddy, Age: major, Occ: Owner of Tipper Lorry bearing No. AP11U2439, R/o.H.No.1-46/A, Tortur, Hayathnagar,Ranga Reddy District

Whereas the above named petitioner filed the above O.P. for Compensation U/s.166 MV ACT against You and another and the matter is posted for appearance and counter, if any. Hence you are hereby required to appear before this Hon'ble Court on **01-12-2022.at 10:30 A.M.** wither in person or through an Advocate, duly instructed by you falling which the matter will be decided on merits, by setting you exparte

// **By order of the Court** //
M/s.D.RAVI KUMAR
ADVOCATE
Bhavani Nilayam, IIIrd Floor, Flat No.302, Plot No.01, H.No.17-1-382/N/1, Nagarjuna Colony, Opp. Focus Hospital, Chempatpet Hyderabad-500079

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :AT : HYDERABAD
S.O.P. No. 106 OF 2023

BETWEEN:
1. SMT.PADMINI MOHANDAS, W/O LATE SRI KALAVALLY MOHANDAS,AGED ABOUT 80 YEARS, OCC: HOUSE WIFE R/O: H.NO. 6-3-655/2 CIVIL SUPPLIES BHAVAN LANE, SOMAJIGUDA, HYDERABAD-500082.
2. MS.USHA MOHANDAS, D/O LATE SRI KALAVALLY MOHANDAS,AGED ABOUT 57 YEARS, OCC: DOCTOR R/O : NO.1A, GARDEN HOMES,27, AGA ABBAS ALI ROAD, ULSOOR, BANGALORE-580042
3. MR.AJIT MOHANDAS, S/O LATE SRI KALAVALLY MOHANDAS, AGED ABOUT 51 YEARS, OCC: BUSINESS R/O-8-2-293/82 /L/266A /A SRI VENKATESHWARA CO-OPERATIVE SOCIETY,ROAD NO.12, BANJARA HILLS, HYDERABAD-500034. ...PETITIONERS
AND
1. M/s.RAM RATNA WIRES LIMITED,RAM RATNA HOUSE, VICTORIAMILL COMPOUND, PANDURANG BUDHA KARM MARG, WORLI, MUMBAI, MAHARASTRA-400013 INDIA
2. ALL CONCERNED
...RESPONDENTS

NOTICE

To
All Concerned.

This is to inform to the general public, that the above named petitioners have filed the above petition under Sec.372 of Indian Succession Act for grant succession certificate in respect of the estate of LATE SRI KALAVALLY MOHANDAS who died on 01-03-2022. If anybody having any objection or interest can appear in person or through advocate before the above said court on 30/11/2023 at 10.30 A.M. failing which the matter will be decided as per law. Hence this notice.

// **BY ORDER THE COURT**//
Kalpna, Varalakshmi and Kalyankar Teja, Advocates
M/s. I WIN IP Services, Flat No.202, Siva Rama Krishna Mansion, Above State Bank of India, Allwyn Colony, Kukatpally, Hyderabad-500072, Telangana, India.MOB:9963550318

CHANGE OF NAME

I, **Munagala Narender Rao S/o Munagala Rama Rao** R/o H.No. 3-6-479/305, Street No.6,Himayathnagar , Hyderabad-29. I hereby declare that in my Passport No.**J5044507**, File No. **HYDE00214211**,there is a mistake in my name as Mentioned Munugala Narender Rao which is wrong, correct name is **MUNAGALA NARENDER RAO**

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM II ADDL METROPOLITAN MAGISTRATE, MEDCHAL – MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI
O.S. No. 792 OF 2023

Between:
1. M. Dinakar S/o. Late M.Muthu Swamy, Age : 38 years, Occ : PVT Empl,R/o Plot No. 57, Sri Venkateswara officers colony, R.K.Puram, Neredmet,Malkajgiri Telangana-500056.
2. M.Kalawathi, W/o. Late M. Muthu Swamy, Age : 66 years, Occ : House wife, R/o. Plot No. 57, Sri Venkateswara officers colony, R.K.Puram, Neredmet, Malkajgiri, Telangana-500056.
3. M. Nisha, W/o Suresh D/o Late M. Muthu Swamy, Age : 43 years, Occ : PVT Empl, R/o H.No.4-2-175/13/14 , HariPriya Enclave, Kowkoor, Alwal,Telangana-500010.
4. M. Usha, W/o. Mahendar, D/o Late M. Muthu Swamy, Age : 41 years,Occ : Govt Empl, R/o. H.No 29-79, New Vidya Nagar, Old Police Station, Neredmet, Malkajgiri, Telangana-500056.
...PLAINTIFF'S
AND
1. THE TAHASILDAR (M.R.O), MALKAJGIRI MANDAL,
2. ALL CONCERNED
...DEFENDANT'S

To,
ALL CONCERNED

Please take notice that the above named Plaintiffs filed suit for declaration declaring that the Plaintiffs are the sole legal heirs of the deceased Late. Sri. M. Muthu Swamy, who died on 03-10-2019 in respect of the estate i.e. suit schedule property. The above suit is posted on 11/12/2023 for your appearance. All Concerned are hereby summoned to appear either in person/s or through an Advocate with your defense, if any at 10=30 AM on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and decided exparty.

(SUIT SCHEDULE PROPERTY)

All that the residential old House No. 32-15/5 Plot bearing No. 57, which consisting of Ground Floor admeasuring 147.00 Sq.Yards or 123.00 Sq.Mtrs. in Survey No's. 206, 209,210 and 211, Situated at R.K. Puram, Malkajgiri Municipality, Rangareddy District (Now is Medchal-Malkajgiri District) , which come under GHMC Malkajgiri Circle, Telangana State. bounded by:- North :Road, South : Neighbour House, East : 25'- 0" Road, West : 30'- 0" wide Road.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
SRIKANTH SANDRI,
Advocate,
20-197/96/50/35, K.N.R. Colony, Jawahar Nagar, Kapra Mandal, Medchal-Malkajgiri District., Cell: 8885446608

కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ కార్పొరేటర్లు



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.. మొన్న ఇద్దరు కార్పొరేటర్లు, ఒక కో ఆప్షన్ సభ్యురాలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల రామచందర్, 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ గజ్జల పార్వతమ్మ బీఆర్ఎస్ వీడి మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో దళితులకు సరైన గౌరవం లేదన్నారు. ఆత్మగౌరవం చంపుకొని బీఆర్ఎస్‌లోని రెడ్డిల కింద పని చేయలేని పరిస్థితిలో పార్టీ మారాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల అణచివేతను తిప్పికొట్టేందుకు హస్తం గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు.

అవినీతి రహిత ఎల్బీనగరే నా లక్ష్యం

- కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

అవినీతి రహిత ఎల్బీనగరే నా లక్ష్యమని కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'మార్పు కోసం మధుయాష్కీ గౌడ్' అనే కార్యక్రమానికి డివిజన్ ప్రెసిడెంట్ మల్లారపు శ్రీనివాస్, డివిజన్‌లోని అన్ని కాలనీల ప్రెసిడెంట్లు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సమయం లేకపోవడంతో మీ అందరినీ కలవలేకపోయానన్నారు. మీ ఆశీస్సులుంటే ఎమ్మెల్యేగా గెలిచి 24 గంటలూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే దౌర్జన్యాలకు పాల్పడుతూ, రౌడీయిజం చెలాయిస్తూ ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవాడిని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిత్వం లేని వ్యక్తి తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారాడు కానీ అభివృద్ధి కోసం కాదన్నారు. నాకున్న పరిచయాలతో దేశ, విదేశాల నుంచి నిధులు తెచ్చి దేశంలోనే ఎల్బీనగర్‌ను అత్యున్నత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు. అనంతరం హనుమాన్ దేవస్థానం డైరెక్టర్ జూపల్లి ప్రవీణ్..అతని అనుచరులు, టీజేఎస్ పల్లె వినయ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సమావేశంలో యశ్వంత్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మీ సమస్యలే నా మేనిఫెస్టో, పీపుల్స్ మేనిఫెస్టో..

శ్రీ సాయినగర్ సీనియర్ సిటిజన్ ఫోరం వయో వృద్ధుల సేవా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రెసిడెంట్ పి.దయానంద్ రెడ్డి



ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలే నా మేనిఫెస్టో, పీపుల్స్ మేనిఫెస్టో అని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ లీడర్ రామచంద్ర రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మంజుల రెడ్డి, శైలజ రెడ్డి, ఏం .శ్రీనివాస చారి, డా. జెఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..



చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మధు యాష్కీ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ కౌన్సిలర్ భిక్షపతి గౌడ్, లక్ష్మణ్, పెంటయ్య, విట్టల్ ప్రభాకర్, సత్యనారాయణ గౌడ్, జై చంద్ర గౌడ్, అంజయ్య, దశరథ ముదిరాజ్, కారంపూడి పద్మనాభం, వీరేష్ గౌడ్ తదితరులు పార్టీలో చేరారు.

సీపీఐ, కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రచారం...

నవతెలంగాణ -నాగోల్

ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ గెలుపు కోసం శుక్రవారం నాగోలు డివిజన్‌లోని ఆయా కాలనీలలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు చిరంజీవి గౌడు, సీపీఐ నాగోల్ డివిజన్ కన్వీనర్ కందుల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, సీపీఐ నాయకులు కొమ్ము యాదయ్య, లాల్ పటేల్, మీసాల స్వామి, భూతం రాధా, దుండిగలు లక్ష్మి, పూజారి అనిత తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకొస్తాం



నవతెలంగాణ - హయత్ నగర్/ ఎల్బీనగర్

రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల అడ్వకేట్ ఫ్రెండ్లీ మీట్లో కార్యక్రమం నిర్వహించగా..ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్, దాదాపు 400 మంది న్యాయవాదులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. న్యాయ వాదులకు న్యాయవాద రక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు 5 ఏళ్ల వరకు 5000 రూపాయలు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు బోగస్ ఓట్లు రిజిస్టర్ చేశారని తెలిసిందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాటిని న్యాయవాద సోదరులు ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. అనంతరం న్యాయవాదులు మధు యాష్కీ కి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



విస్తృతంగా ప్రచారం చేస్తున్న అందెల

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, అధ్యక్షులు సిద్ధా ముదిరాజ్ లతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి వేసిన రోడ్లు, డ్రెయినేజీ తప్పా కొత్తగా అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. పేదలకు అందాల్సిన డబుల్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఈ 9 ఏళ్లలో ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు ఆరుట్ల సురేష్, మధుసూదన్ రెడ్డి, సాతెల్లి నాగరాజు, జైన్ బాబు, కట్టెల శివ, కార్తీక్, జంగయ్య, సురేష్ ముదిరాజ్, త్రివేణి, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

- రామిడి రాంరెడ్డి



నవతెలంగాణ - బడంగ్ పేట్

అభివృద్ధిని చూసి మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆశీర్వదించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలో స్థానిక కార్పొరేటర్లు రామిడి కవిత రాంరెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలితకృష్ణాలు ఆయా డివిజన్లలో కాలనీ వాసులతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని వివరించారు. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు విద్య, వైద్యంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి సాధించటం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగుల కోసం అనేక పరిశ్రమలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కే.నాగేందర్ గౌడ్, మహేందర్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహేశ్వరంలో సబితమ్మ గెలుపు ఖాయం : ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయమని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ సాయిబాబా నగర్ బస్తీ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలిపి..మంత్రి సబితమ్మను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సీనియర్ నాయకులు నింటూరి రవీందర్ రెడ్డి, ఖిల్లా మైసమ్మ మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు



- మలక్ పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్

నవతెలంగాణ - నగర్

ఎన్నికల సమయంలో మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మలక్ పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం అక్బర్ బాగ్ లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్పీ పవన్ కుమార్ ఆదేశాల మేరకు మలక్ పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మకాలకు తావు లేకుండా గట్టి నిఘా పెట్టామన్నారు. సారా, గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అమ్మినా, నిల్వ చేసినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం విక్రయిస్తున్నట్టు తెలిస్తే.. 87126 59641 ద్వారా ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ మద్యం, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని గుర్తించడానికి 'వేరిట్' యాప్లో చెక్ చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐ అనీస్ ఉద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు..ఇక పథకాలకు ఉందా?

• మంచి రెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు.. వాళ్ళు ఇచ్చే పథకాలకు గ్యారెంటీ ఉందా అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అబ్దు ల్లాపూర్ మెట్ మండలం పిగ్లీ పూర్, కొత్తగూడెం, పీర్లగూడెం, బాట సింగారం, జాఫర్ గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, ఇనాంగూడ, లష్కర్ గూడ, గండి చెర్వు తదితర గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గ్యారెంటీ లేని పథకాలతో మాయమాటలు చెప్పే నాయకులను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను 15 సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశానని తెలి పారు. వ ం లో క సా రి అవకాశం ఇస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ చొరవతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక మల్టీనేషనల్ సాఫ్ట్ వేర్ కంపెనీలు వస్తున్నాయని, దీంతో ఇక్కడ యువతకు 10 వేల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. బాటసింగారం లాజిస్టిక్ పార్కులో భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మరోసారి నన్ను ఆశీర్వదించి..కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సర్పంచులు లతశ్రీ గౌరీశంకర్ చారి, కొర్ర లావణ్య రాధాకృష్ణ, పారిజాత శేఖర్, ఎంపీటీసీ సీక సాయి కుమార్ గౌడ్, సహకార సంఘం వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మ జంగమయ్య, నాయకులు కోట వెంకట్ రెడ్డి, బి. జంగయ్యయాదవ్, జైపాల్ రెడ్డి, మహారాజు, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ధన్ సాగర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గోపగోని శ్రీశైలం గౌడ్, ఎడ్ల మహేందర్ ముదిరాజ్, రాజారాం చారి, చక్రపాణి గౌడ్, అల్లి బాలరాజ్ యాదవ్, లింగం గౌడ్, కొత్త కిషన్ గౌడ్, నోముల కృష్ణ, ధనుంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఈటల సమక్షంలో బీజేపీలో చేరికలు

నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి నేతృత్వంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు బీజేపీలో చేరుతున్నట్లు వనస్థలిపురం డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కాటం కాంతి గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చి రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం డివిజన్‌కు సంబంధించిన కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

స్కీమ్‌ల పేరిట ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్కామ్‌లు

• భూములు, చెరువులే కాకుండా పథకాలనూ కబ్జా చేసిన ఘనుడు సుధీర్‌రెడ్డి
• ప్రజల సొమ్మును అత్తమామలకు దానం చేసిన సుధీర్‌రెడ్డి
• ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

స్కీమ్‌ల పేరిట ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్కామ్‌లు చేశారని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. చంపాపేట, గడ్డి అన్నారం, చైతన్యపురి, నాగోల్ డివిజన్‌లలో కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగ నర్సింహాగుప్త, చింతల అరుణ సురేందర్‌యాదవ్‌లతో కలసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులే కాకుండా ప్రభుత్వ పథకాలను కూడా కబ్జా చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి నేటి వరకూ రేషన్ కార్డులు ఇవ్వలేదని..కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ఏవిధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు తమ కుటుంబం ఆస్తులు పెంచుకోవడంపై ఉన్న శ్రద్ధ, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంపై లేదని ధ్వజమెత్తారు. ప్రతీ పథకానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారని గుర్తుచేశారు. దళిత, బీసీ బంధు పథకాలను ఎంతమందికి ఇచ్చారో, ఎవరెవరికి ఇచ్చారో చూస్తేనే కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల మోసపూరిత వైఖరి అర్థమవుతోందన్నారు. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను మొదట తన అనుచరులకు, బంధువులకు మాత్రమే అందేలా చూడడం తప్పేముందని నిస్సిగ్గుగా పేర్కొంటున్న సుధీర్‌రెడ్డి వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా ప్రజల సొమ్మును అత్తమామలకు దానం చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదే అన్నారు.

సుధీర్‌రెడ్డి అరాచకాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి : వంగా మధుసూదన్‌రెడ్డి..

ఎన్నో ఏళ్ల నుండి ఎలాంటి పదవి లేకున్నా అనునిత్యం ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత చంపాపేట డివిజన్ ప్రజలపై ఉందని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌ను రూ.20 వేలు, రూ.30 వేలు ఇప్పించే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి..తన అత్తమామలకు మాత్రం రూ.19 లక్షలు ఇప్పించుకున్నాడని ఆరోపించారు. సుధీర్ రెడ్డి అరాచకాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని కోరారు.

సామ రంగారెడ్డిని గెలిపించాలని ప్రచారం





భర్త గెలుపు కోసం ప్రచారంలో సామ అలివేలు రంగారెడ్డి..

ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి, సామ అలివేలు రంగారెడ్డిలు శుక్రవారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరి నగర్‌లలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ చైతన్య నగర్, టీచర్స్ కాలనీలలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామరంగారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ ప్రచారంలో రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాం నేత, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శరత్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ రెడ్డి, మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, సంతోషి, సౌమ్య, వనజ, జ్యోతి, నాయకులు జైపాల్ రెడ్డి, రవిశంకర్, శ్రీధర్ రావు, చందు, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్, నారాయణ, ప్రశాంత్ రెడ్డి, సురేష్ కుమార్, భరత్, ప్రేమ్,భాను, దుర్గాప్రసాద్, శివకుమార్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



చైతన్యపురి డివిజన్‌లోని ప్రభాత్ నగర్ కాలనీలో ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ చైతన్య పూరి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, గంప భాగ్యశ్రీ, వెంకట్ రమణ, కుళదీప్ , అల్లపు రవి, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం పెంచుకోవాలనేదే బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల లక్ష్యం

• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు చెప్పుకోవడానికి ఏమిలేక, ఏదోవిధంగా గెలిచి..ఆదాయం పెంచుకోవాలనే ఆశతో ప్రయత్నం చేస్తున్నారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం కొత్తపేట డివిజన్ పరిధిలోని జైన్ మందిర్ నుంచి స్నేహపురి కాలనీ వరకు ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీవాసులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో తాను ఆరు సార్లు కరోనా బారీన పడ్డానని, అయినా నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం అహర్నిశలు కష్టపడ్డానని చెప్పారు. మధుయాష్కీ ఎప్పుడు ఏ నియోజకవర్గంలో తిరిగాడో చెప్పాలని నిలదీశారు. కనీసం ఏ కాలనీ ఎక్కడ ఉందో కూడా తెలియని నాయకులు అభివృద్ధి చేస్తామని ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే అంటే హెూదా కాదు..ప్రజల సేవకిచ్చిన అనుమతిగా భావిస్తానని అన్నారు. కొత్తగా వచ్చే నాయకుల మాయమాటలు నమ్మకుండా ప్రజాసేవలో పాలు పంచుకునే వారికే ఓటేయాలని హితవు పలికారు. మరోసారి నన్ను ఆశీర్వదించి, గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, చైతన్యపూరి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు శ్వేత రెడ్డి, మహేష్ రెడ్డి, ఉదయ్, యాదగిరి, సాయి కుమార్ గౌడ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సీమాంధ్రులకు ఎప్పుడూ అండగా తెలంగాణ...



నవతెలంగాణ- వనస్థలిపురం

సీమాంధ్ర వాసుల రక్షణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీలో స్థానిక సీమాంధ్రవాసుల ఆత్మీయ సమ్మేళనాన్ని నరహరిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షన రాజప్పనగర్ కాలనీ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి హాజరైన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టకుండా, వారి బాగోగులు చూసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో సంక్రాంతికి పోయినప్పుడు క్షేమంగా వెళ్లి లాభంగా రండి అని మంచినీరు, పూలు ఇచ్చి సాగనపడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి ముద్ద గోని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, శ్రవణ్ కుమార్, తాతాలు, తోట వెంకటేశ్వర్లు, కూర్మారావు, నరసింహారావు, భాస్కర్ సాగర్, నరహరిశెట్టి సుమంత్, జగన్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో బీఆర్ఎస్ ప్రచారం..

నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా నేతృత్వంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోదరుడు దేవి రెడ్డి రణధీర్ రెడ్డి శుక్రవారం ఉదయం నుంచి పలు కాలనీలో నాయకులతో కలిసి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ



కార్యక్రమంలో వనస్థలిపురం ఎన్నికల ఇంచార్జి దేవేందర్, వనస్థలిపురం మహిళ లతా ఆనంద్ రాజ్, లగ్గొని శ్రీధర్ గౌడ్, ఆనంద రాజ్, గడ్డం మల్లేష్ గౌడ్, మిట్ట రామ్మోహన్, సోషల్ మీడియా ఇంచార్జ్ రవి తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డిని గెలిపించండి : రామ్మోహన్ గౌడ్

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్ గౌడ్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, గ్రీన్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె జగన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్, మహిపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, కాశీనాథ్ గౌడ్ , హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మహిళల సంరక్షణే షీ టీం లక్ష్యం : డీసీపీ ఉషా విశ్వనాథ్



నవతెలంగాణ- హయత్ నగర్

మహిళల సంరక్షణే షీ టీం లక్ష్యం అని రాచకొండ షీ టీం డీసీపీ ఉషా విశ్వనాథ్ అన్నారు. రాచకొండ కమిషనర్ చౌహాన్ ఆదేశానుసారం, రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు శుక్రవారం ఎల్బీనగర్‌లోని షీ టీం కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధి లో మహిళలు, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 126 మందిని (మేజర్స్-58, మైనర్స్ -68) షీ టీమ్స్ అరెస్టు చేశాయని తెలిపారు. గత నెల అక్టోబర్ 16 నుండి 31 వరకు 148 ఫిర్యాదులు అందినట్లు వివరించారు. వాటిపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ని ,రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా , లేదా ప్రాంతాల వారీగా భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీం పట్నం ఏరియా -8712662600, కుషాయిగూడ ఏరియా -8712662601, ఎల్బీనగర్ ఏరియా -8712662602, మల్కాజిగిరి ఏరియా -8712662603, వనస్థలిపురం ఏరియా -8712662604 నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు ,షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ శాంతిప్రియ, రమ్యా , శ్యామల, గౌరి పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని రాగన్నగూడలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక పరిధిలోని అన్ని కేంద్రాలలో బూత్ లెవల్ అధికారులు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలు కోహెడ 197 నుండి 204 వరకు, తొర్రూరు 209 నుండి 213 వరకు, మునగనూరు 214 నుండి 218 వరకు, బ్రాహ్మణపల్లి 219 నుండి 220, ఇంజాపూర్ 221 నుండి 226, తుర్కయంజాల్ 227 నుండి 233, రాగన్నగూడ 234 నుండి 242, కమ్మగూడ 243 నుండి 249 వరకు మొత్తం 72 పోలింగ్ కేంద్రాలు అని వివరించారు. దీనికి సంబంధించిన ఓటర్ స్లిప్పులు సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ పంపిణీ చేస్తారని వెల్లడించారు. అదే విధంగా పురపాలక సంఘ పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచడం, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాల్రాజ్,(బి ఎల్ ఓ లు) నాగమణి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థులు ఎన్నికల ఖర్చుపై తనిఖీ చేయించుకోవాలి

• ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న



నవతెలంగాణ - ధూల్ పేట్

చార్మినార్ శాసనసభ నియోజకవర్గం-66లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు..తమ ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలను పోలింగ్ తేదీ కంటే ముందు ఈ నెల 18, 25, 28 తేదీల్లో తమ కార్యాలయంలో తనిఖీ చేయించుకోవాలని నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జీహెచ్ ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. ఈ మేరకు శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల వ్యయ పరిశీలకుల పర్యవేక్షణలో మొగల్ పురా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మొదటి అంతస్తులో ఉన్న చార్మినార్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తనిఖీ చేస్తారన్నారు. అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను వ్యక్తిగతంగా, ధ్రువీకరించబడిన ఏజెంట్‌తో అధికారులకు అందజేయాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీజేపీకి షాక్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఎస్టీ మోర్చ కౌన్సిల్ మెంబర్ పి.గోపాల్ నాయక్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ అధ్వర్యంలో గులాబి గూటికి చేరిన ఆయనకు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు, గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు.

ఈ ఎన్నికల్లో కబ్జాదారుల ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి



- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఈ ఎన్నికల్లో కబ్జాదారుల ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ సిద్ధి వినాయక, శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. మసీద్ గల్లి, గవర్నమెంట్ హాస్పిటల్, గాంధీ విగ్రహం,గాయత్రీ నగర్,లక్ష్మీ నగర్, తులసి నగర్, వివేకానంద నగర్ వరకు పాదయాత్ర కొనసాగించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్‌లో చుట్టూ ఉన్న చెరువులన్నీ కబ్జా జరిగాయన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ , ఉభయ తెలుగు రాష్ట్రాలలో పవన్ కళ్యాణ్ వారి సారథ్యంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో యువతలో చైతన్యం కలిగి ఖచ్చితంగా బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ఉన్న నాకు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గాజు గ్లాసు మీద ఓటు వేసి మీ దేశ భక్తిని చాటుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్, పులిగోల్ల శ్రీనివాస్, అల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ లక్ష్మి, డివిజన్ నాయకులు రాజేష్, కొల్లా శంకర్, బీజేపీ నాయకులు, జనసేన తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : బీజేపీ బలపరిచిన జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌ను అదరించి భారీ మేజార్టీతో గెలిపించాలని బీజేపీ బలపరిచిన జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సతీమణి ముమ్మారెడ్డి విజయలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం, కె.పి.హెచ్.బి కాలనీ 6వ ఫేస్ లో ఆమె ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ గాజు గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం కొనసాగించారు. ఈ పాదయాత్రలో కుమార్తె తేజశ్రీ, కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలిపే లక్ష్యంగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. జరిగిన అభివృద్ధి , సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఆనంద్ బాగ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 141 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ PVసత్యనారాయణ, ఉద్యమ నాయకుడు ప్రసాద్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో BRS నుంచి కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరువైనాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగం రాజు యాదవ్, రాజు, లక్ష్మీ, శ్రీకాంత్, వెంకట్, పవన్ యాదవ్, ఫారూఖ్, బాలు, బీఆర్ఎస్ కార్యకర్తలు జాయిన్ అయ్యారు.

ముస్లింల మద్దతు కోరిన ఎమ్మెల్యే

ఆనంద్ బాగ్ మసీదులో శుక్రవారం మజీద్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కలిసి వారి మద్దతు కోరారు. రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సతీష్, కుమార్, పిట్టల శ్రీనివాస్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్, యాదవ్, జీడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ సర్కార్‌కు నూకలు చెల్లినట్లే

- బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్, మాజీమంత్రి, ఈటెల రాజేందర్
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అవినీతి అరాచకాలతో పాలించడంతోపాటు తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు ప్రజలను పథకాల పేరుతో మోసం చేస్తున్న కేసీఆర్ సర్కార్‌కు జరగబోయే ఎన్నికల్లో నూకలు చెల్లినట్లేనని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్‌లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం స్ట్రీట్ కార్నర్ సమావేశంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్ లు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. బస్తీ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చే దమ్ము కేసీఆర్‌కి లేదు కానీ గుడిసెలు వేసుకున్న వారి దగ్గర భూములు లాక్కొని పెద్దవాళ్ళకు కట్టబెట్టే నీచ సంస్కృతి కల్వకుంట్ల కుటుంబానికి ఉన్నదని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతే విదేశాలకు పోతాడని, కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే వ్యవసాయం చేసుకుంటాడని, అటువంటివారు మనకు అవసరమా అని ప్రశ్నించారు. తాను 2014, 2018 లో ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నానని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని సేవలు చేసి రుణం తీర్చుకుంటానన్నారు. ఈసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ.చాడ సురేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, జనసేన శ్రేణులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, మల్కాజిగిరి పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ దీపా అనిల్, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.యం. ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. గెలిచిన తర్వాత తాము చేయబోయే అభివృద్ధి, సేవా కార్యక్రమాలను గూరించి చెబుతూ ప్రజలు మద్దతు కోరారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ, ఆపదలో అండగా ఉంటున్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్యగౌడ్, ప్రభాకరరెడ్డి, అప్పలనాయుడు, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

కమలం విడి కారు ఎక్కిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు సాగర్ ప్రసాద్, ఓం ప్రకాష్, సంజయ్ కుమార్, రంజాన్ కుమార్, విపిన్ కుమార్, మనోహర్ భగత్, పప్పు భగత్, బహదూర్ భగత్, వికాస్ కుమార్,శుక్రవారం బీజేపీ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయంలో సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ బీజేపీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ నరసింహ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి, శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సూరారంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసంలో వచ్చిన నాగుల చవితి సందర్భంగా ఉదయం 4 గంటల నుండి కుటుంబ సమేతంగా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసిన పుట్టలో పాలు పోసి, పండ్లు, గుడ్లు, పసుపు కుంకుమను అర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ యజమాన్యం ముద్దపురం మదన గౌడ్ చర్యలు తీసుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముద్దపురం మదన్ గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కార్తీక మాసంలో నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోసి పూజలు చేస్తే వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలు కలుగుతాయని, వారి మాంగల్య బలం సమృద్ధిగా ఉంటుందని, సర్ప దోషాలు, పూర్వజన్మ పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారని ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. కార్తీకమాసం మిగిలిన రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో చేరికలు. మూసాపేట్ డివిజన్‌కి చెందిన తూము శ్రీహరి పటేల్‌తో కలిసి సాఫ్ట్ వేర్ ఉద్యోగులు తూము కొండల్, సాయితో పాటు పలువురు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పని చేయాలి

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్‌కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్పొరేటర్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. హైదర్ నగర్ డివిజన్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరిన సీనియర్ నాయకులు షాబుద్దీన్ ఖురేషి, ఖాజా ఖురేషి, ఖాదర్ ఖురేషి, సమీర్ ఖురేషి తదితరులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దొరల పాలన అంతం చేద్దాం : గూడ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులని, దొరల పాలన అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ గెలుపు ప్రజల గెలుపని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్ లో జరగనున్న"విజయభేరి "సభకు జగదిరిగుట్ట నుండి వందలాదిమంది మహిళలు, కార్మికులు, యువకులు, విద్యార్థులు, మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పీసీసీ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిరంకుశత్వ కుటుంబపాలన కల్వకుంట్ల దొరకు, ప్రజలకు జరుగుతున్న ఎన్నికలు అని ప్రజాస్వామ్యంలో ప్రజలే విజేతలుగా నిలుస్తారని నిరూపించాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డిని చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గారిగెలిపించి కార్మిక రాజ్యం ఇందిరమ్మ రాజ్యం తీసుకువద్దామన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వం ఈ రాష్ట్రంలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాళ్లు జై మంగ, సులోచన, తిరుపతమ్మ ,రేవంత్ రెడ్డి యువసేన నాయకులు సాయిప్రవీణ్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శేఖర్, రామ్ సింగ్ ,వందలాది మంది తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

కుత్బుల్లాపూర్ కోటపై కమలం జెండా ఎగరేస్తాం

- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్
- బీజేపీలో చేరిన తెలంగాణ జన సమితి నాయకులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంతో పాటు, కుత్బుల్లాపూర్‌లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని ఈసారి కుత్బుల్లాపూర్ కోటపై కమలం జెండా ఎగరేస్తామని కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఈ మేరకు గాజులరామారం డివిజన్లోని గాజులరామారంలో గల బీజేపీ కార్యాలయంలో చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్ కు చెందిన టీజేఎస్ కుత్బుల్లాపూర్ (టీజేఎస్) తెలంగాణ జన సమితి అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది టీజేఎస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ మేరకు వారికి కాషాయకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పది రోజుల్లో కుత్బుల్లాపూర్ లో అనూహ్య మార్పులు జరగనున్నాయని ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీల అభ్యర్థుల, కార్యకర్తల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలంగౌడ్ తోనే సాధ్యమని భావించి తాము బీజేపీలో చేరుతున్నామని టీజేఎస్ నాయకులు తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తామని హామీ ఇచ్చారు. టీజేఎస్ నుంచి బీజేపీలో చేరిన వారిలో కుత్బుల్లాపూర్ టీజేఎస్ ఉపాధ్యక్షులు నర్సింగ్,మణి, టీజేఎస్ నాయకులు ఆనంద్, రవి, కృష్ణ, గోపాల్, నరేందర్, ఆకాష్, కుమార్, ఆనంద్, అరుణ్, రమణ, శ్రీధర్, తేజ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
15
శనివారం నవంబర్ 18 2023 www.navatelangana.com

గోషామహల్ నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చుల తనిఖీ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామహల్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా చేస్తున్న ఖర్చుల వివరాలను పోలింగ్ తేదీకంటే ముందుగా మూడు పర్యాయాలు తనిఖీ చేయించుకోవాలని రిటర్నింగ్ అధికారి వి.విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుల ఆధ్వర్యంలో ఈ నెల 20, 24, 27 తేదీల్లో తనిఖీల ఏర్పాట్లు చేశారన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గం టల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఖర్చుల వివరాలను వ్యక్తిగతంగా, ధృవీకరించిన ఏజెంట్ తో అధికారులకు అందజేయాలని సూచించారు.

ప్రభుత్వ సిటీ కాలేజీ యూనిట్ ఏకగ్రీవ ఎన్నిక



నూతన కమిటీని అభినందించిన ముజీబ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్, హైదరాబాదు జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆదేశాల మేరకు ప్రభుత్వ సిటీ కాలేజీ యూనిట్ ఎలక్షన్ అధికారిగా కే ఆర్.రాజ్ కుమార్ , సహ ఎలక్షన్ అధికారిగా కుర్రాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సిటీ కాలేజ్ యూనిట్ ఏకగ్రీవంగ ఎన్నికయింది. యూనిట్ అధ్యక్షుడిగా నేనావత్ రాంకుమార్, కార్యదర్శిగా విమల్ కిషోర్ మిశ్రా ఎన్నికకాగ వారికి ఎలక్షన్ ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. నూతన సభ్యులు జిల్లా యూనియన్ అధ్యక్షులు డా.ముజీబ్, కేంద్ర సంఘం నాయకులు చంద్రశేఖర్, సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శస్త్ర, బొలిగద్ద శంకర్, ఖలీద్ అహ్మద్ నీ సన్మానించి జిల్లా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉస్మానియా ఆసుపత్రి యూనిట్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ రహీం, ఉస్మానియా మెడికల్ కాలేజ్ సభ్యులు మొహమ్మద్ సాజిద్, ఛాతి వైద్యశాల సభ్యుడు ఖాజా అహ్మదుద్దీన్ మరియు ప్రభుత్వ సిటీ కాలేజ్ నాల్గవ తరగతి సభ్యులు మల్లికార్జున్ పాల్గొన్నారు. డా.ముజీబ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యూనిట్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ, రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.అలాగే తొమ్మిదవ స్పోర్ట్స్ గేమ్స్ లో ఉద్యోగులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు శనేశ్వరంలా తయారైంది

- తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు శనేశ్వరంలా తయారైంది'
- కాళేశ్వరం ప్రాజెక్టు తుగ్లక్ ప్లాన్‌తో కట్టారు
- కాళేశ్వరం పేరుతో రాష్ట్ర ఖజానా ఖాళీ
- ప్రజల సొమ్ము దుర్వినియోగం
- పలువురు జలవ నరుల నిపుణులు, మేధావులు,సీనియర్ పాత్రికేయుల విమర్శ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రానికి కాళేశ్వరం ప్రాజెక్టు శనేశ్వరంలా తయారైందని, తుగ్లక్‌ప్లాన్‌తో ఈ ప్రాజెక్టును ఆగమేఘాల మీద నిర్మించి వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పలువురు జలవ నరుల నిపుణులు, మేధావులు, సీనియర్ పాత్రికేయులు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మా ణం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద తప్పిదం చేశారని, ఇది రాష్ట్ర ఖజానాకు గుదిబండగా మారిందని అన్నారు. తెలంగాణ సమాఖ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశం లో "కుంగిన మేడిగడ్డ బ్యారేజ్-కుంభకోణం" అనే అంశంపై పలువురు వక్తలు జలవనరుల నిపుణులు దొంతుల లక్ష్మీనారాయణ, బివి. సుబ్బారావు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పి.నిరూప్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, జర్నలిస్టు సంఘాల నాయకులు మామిడి సోమయ్య, కె.కోటేశ్వరరావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, కరుణాకర్ దేశాయ్ తదితరులు మాట్లాడారు కేసీఆర్ ప్రభుత్వం తప్పుడు విధానాలతో ఆయనే ఒక చీఫ్ ఇంజనీర్‌గా అవతారమెత్తి తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు సైట్ మార్చి మొదటి తప్పు చేశారని, ప్రాణహిత-చేవెళ్ల పేరుతో ఉన్న ప్రాజెక్టు పేరు మార్చి, కేవలం 30 వేల కోట్లతో పూర్తి కావలసిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రీ-డిజైన్ పేరుతో రూ.లక్ష 30 వేల కోట్లకు పెంచారన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో దాదాపు మూడో వంతు ఖర్చు పెట్టారని, అయినా రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడక పోగా ఏటా వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని ఆరోపించారు. మేడిగడ్డ వద్ద నిర్మించిన ప్రధాన బ్యారేజ్ పిల్లర్లు ఇటీవల కృంగి పోయాయని, నాలుగేళ్లకే పిల్లర్లు కుంగిపోయాయంటే, ఈ బ్యారేజ్ ఎక్కువ కాలం నిలువద న్నారు.ఇటీవల తాము మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించి పరిశీ లించి చూస్తే బ్యారేజ్ నిర్మాణంలో నాణ్య త కని పించిందని, బ్యారేజ్‌కి 7వ బ్లాక్‌లోని నాలుగు పిల్లర్లు కుంగిపోయి డ్యాం పగుళ్లు పట్టాయని తెలిపారు. అదే విధంగా అన్నారం బ్యారేజ్ సంద ర్శించామని, ఈ బ్యారేజ్ నిర్మాణంలో నాణ్యత లేదని, మేడిగడ్డ బ్యారేజ్ లాగా అన్నారం బ్యారేజ్ ఏదో ఒక రోజు కుంగిపోయే ప్రమా దం ఉందన్నారు.నాణ్యత లేకపోవడమే కాకుండా బ్యారేజీకు కనీసం కలర్ వేయలేదని, దీంతో శిథిలావస్థకు చేరుకుంటు న్నాయని తెలిపారు.తప్పుడు విధానాలతో పాలకులు లక్షల కోట్ల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే సహించలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని, పాలకుల నుంచి జవాబు రాబట్టే శక్తి మళ్లీ రావాలని వారు పేర్కొన్నారు.

పీఓ, ఏపీవోలు ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలి

జిల్లా ఉప ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రిసైడింగ్ అధికారులు, సహా యక ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా ఎలాంటి పొరపాట్లు జరగకు ండా చూడాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్ కళాశాల ఆడిటోరియంలో నాంపల్లి నియోజకవర్గం పిఓ, ఏపీఓలకు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని ,ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి మీరే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పి ఓ లు,ఏపీవోలు డి ఆర్ సి ల నుంచి ఎన్నికల సామాగ్రి అయినా ఓటింగ్ యంత్రాలు, స్టేషనరీ, పోస్టల్ బ్యాలెట్స్ తీసుకొన్న దగ్గర నుండి మరు సటి రోజు ఎన్నికలు పూర్తయ్యి ఈవీఎంలను డిఆర్సీలకు చేర్చే వరకు మీరే బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఎన్నికల ముందు రోజు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ఏర్పాటుకు, పోలింగ్ అధికారులు కూర్చోవడానికి ఇక్కడ చూపించిన విధంగా ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలిసి ఉండాలన్నారు. ప్రతి చిన్న విషయాన్ని గమనించాలని, ఏ ఎస్ డి లిస్టులోని వారు ఎవరైనా ఓటు వేయడానికి వస్తే నిబంధనల ప్రకారం వారి గుర్తింపు కార్డును పరిశీలించి వారిని ఓటు వేయడానికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పది పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ అధికారిని నియమించామని ఏదైనా అనుమానం వస్తే వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, మీకు బిఎల్ఓ లు, సెక్టార్ అధికారులు ఎన్నికల రోజు మీకు సహాయం చేస్తారని ఎన్నికల నిర్వహణలో మీదే పూర్తి బాధ్యత అని అన్నారు. చెక్ లిస్ట్ ప్రకారము మీరు నడుచుకుంటే ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అహ్మద్ ఇక్బల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ఎన్నికల కార్యక్రమంలో మీరు భాగస్వాములు కావడం చాలా గర్వకారణం అని అన్నారు. ఎన్నికల నిర్వహణలో మీదే పూర్తి బాధ్యత వహించాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా నియమ నిబంధనలను అనుసరించి ఎన్నికల నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి లావణ్య, సహాయ రిటర్నింగ్ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధికారం బహుజనులకు రాకుండా కుట్రలు

- మన ఓట్లు మనం వేసుకుంటే అధికారం మనకే వస్తుంది
- బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్

నవతెలంగాణ-ముషీరాబాద్



అధికారం బహుజనులకు రాకుండా కుట్రలు చేస్తున్నారు అని బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ హాజరై ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా కూడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పేదల అభివృద్ధి కేవలం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర జనాభాలో బహుజనులే 90శాతం ఉన్నారని కానీ అధికారం మాత్రం బహుజనులకు రాకుండా కుట్రలు జరుగుతున్నాయని తెలియజేస్తూ మన ఓట్లు మనం వేసుకుంటే అధికారం మనకే వస్తుంది మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ముషీరా బాద్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటేసి పోచారి నరేందర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పద్మావతి రచన ఆమె నవల ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్చరల్



జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై డాక్టర్ పి.పద్మావతీ శర్మ రచించిన ఆమె నవల భక్తి గీతాలు ఆల్బమ్ ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ పాల్గొని వీటిని ఆవిష్కరించి మాట్లాడారు. పద్మావతి గాయని గానే కాక కవయిత్రి నవలా రచయిత్రి కావటం అభినందనీయం అన్నారు. అనంతరం పద్మావతి ఆర్.జ్యోతి నిర్వహణలో సినీగీత విభావరి జరిగింది. పి.వి.ఎస్.ఎన్.శర్మ,శారద, ఇం దిర, శ్రీనివాస్ నాయుడు, ఆలూరి విల్సన్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ఆటో, రవాణా రంగ కార్మికుల డిమాం డ్లను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించడం (అభయ హస్తం) పట్ల తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.దయానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తమ యూని యన్ విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహా యం, రవాణా వాహ నాలపై సింగిల్ పర్మిట్ విధానాన్ని ప్రవేశపెట్ట డం, రవాణా వాహనాల ఫిట్ నెస్ ఛలానాలను ఏడాదికి ఒకసారి సమీక్షించి సవరించడం, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సామాజిక భద్రత, ప్రతి పట్టణంలో ఆటో నగర్లు ఏర్పాటు, పెండింగ్ లో ఉన్న అన్ని ట్రాఫిక్ ఛలానాలు 50 శాతం రాయితీతో (వన్ టైం సెటిల్ మెంట్) ద్వారా పరిష్కరించడం వంటివి పేర్కొ నడం వల్ల ఆటో, రవాణా రంగ కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ యూనియన్ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని, ఆటో, రవాణా రంగ కార్మికులు హస్తం గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తమ యూనియన్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తుందన్నారు.

16

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | నవంబర్ 18 2023 | www.navatelangana.com

సీపీఐ (ఎం) పార్టీ అభ్యర్థి మద్దెల దశరథను గెలిపించాలి

సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్.అరుణ జ్యోతి

నవతెలంగాణ - ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి మద్దెల దశరథ ను గెలిపించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్.అరుణ జ్యోతి ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్‌లో బాపూజీ నగర్, మొరం బొంద, ఫ్రెండ్స్‌కాలనీ,వినోబానగర్, తదితర ప్రాంతాలలో ఇంటింటికి కరపత్రం పంచుతూ ప్రచారం నిర్వహించారు. అరుణ జ్యోతి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు తమ నిరంకుశ పాలనకు ప్రజలను లూటీ చేస్తున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తు సామాన్య ప్రజలను విస్మరిస్తున్నారు అన్నారు. సీపీఐ (ఎం) అభ్యర్థులను గెలిపించి ప్రశ్నించే గొంతులను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అజయ్ బాబు పద్మ సీపీఐ (ఎం) నాయకులు ఆరవపల్లి శ్రీరాములు లావణ్య కావ్య రామంజన్, రజియాబేగం ఎస్‌కే భాష పాల్గొన్నారు.

అంజన్‌కుమార్‌కు తెలంగాణ జన సమితి మద్దతు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్‌కు తెలం గాణ జన సమితి మద్దతు ఇస్తుం దని పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్య క్షుడు ఎం నరసయ్య తెలిపారు. తెలంగాణ జన సమితి పార్టీ కార్య కర్తలు ముషీరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంజన్ కు మార్ యాదవ్‌ని కలిసి తమ మద్ద తుని తెలియజేశారు. ఈ సందర్భంగా జన సమితి నాయకుడు నరసయ్య మాట్లా డుతూ రాష్ట్రంలో నెరవేశా పాలన కుటుంబ పాలన అంతం కోసం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జన సమితి మద్దతు పలికిందని వెల్లడించారు. అనంతరం ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గతం ఎన్నికల్లో కూడా జన సమితి తన గెలుపు కోసం పని చేసిందని, ఈసారి కూడా జన సమితి తమకు మద్దతు తెలియజేయడం అభినందనీయమని అన్నారు. త్వరలోనే కోదండరామ్‌ని కలిసి ముషీరాబాద్‌కి ఆహ్వానిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, నగర బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కవడిగూడ అధ్యక్షుడు అజయ్ గౌడ్ అడిక్ మెట్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ ముషీరాబాద్ అధ్యక్షుడు పవన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, నాయ కులు జైపాల్ రెడ్డి సురేష్ కె.వి, రాజు , రమేష్, శ్రీనివాస్, మల్లేష్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ పార్టీకే మాలల సంపూర్ణ మద్దతు

- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



బీఆర్ఎస్ పార్టీకే మాలల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ప్రకటించింది.ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మాలల సమస్యలను పరిష్కారిస్తామన్న బీఆర్ఎస్ పార్టీకే రాష్ట్ర మాల సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వ మని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి డా.బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టడం శుభ సూచికంగా భావిస్తున్నా మన్నారు.దళిత బంధు పథకం ద్వారా దళితులు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందడానికి దళిత బంధు పథకం అద్భుతంగా ఉంద న్నారు.కులాలు, మతాలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల ఆడపిల్లల వివాహం కోసం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఎంతో మందికి ఉపయోగ ప డుతుందన్నారు. పేదలకు వృద్ధప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు అద్భు తంగా ఉన్నాయని కొనియాడారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి నల్ల నీళ్లు ఇచ్చింద న్నారు.ఎంతో మందికి కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వడం ఎంతో అద్భు తం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల విద్యార్థులకు గురుకుల పాఠశాలలు స్థాపించి లక్ష మంది విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు.ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు అభివృద్ధి చెం దుతున్న తరుణంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారాన్ని చేపట్టాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తు కు ఓటు వేయాలని కోరారు.రాష్ట్రంలో ఉన్న మాలలుఅందరూ కారుగుర్తుకే ఓటు వేయాల ని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ తీర్మానం చేసి బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ప్రకటి స్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ నల్లాల కనక రాజు, వర్కింగ్ చైర్మన్ తాళ్లపల్లి రవి, జి.వినోద్ కుమార్, ఎం. నర్సింహా, ఎం.వెంక న్న, బి.కిషన్, కో-చైర్మన్ లు జి.సత్యనారాయణ, కె.గోపాల్, ఎన్.బాబురావు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకుకు గురికావొద్దు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



అబిడ్స్‌లోని మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో మత్తు పదార్థాలపైపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత డ్రగ్స్ బారిన పడకూడదని ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ప్రమాదాల సీసీటీవీ ఫుటేజీ ద్వారా పర్యవసానాలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు, సీటు బెల్టులు, హెల్మెట్ల వినియోగాన్ని చెప్పారు. విద్యార్థులు మద్యం తాగి వాహనాలు నడపకూడదు అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్, సిగరెట్లకు దూరంగా ఉండాలని కోరారు. అబిడ్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎల్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను వివరించారు.ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎల్ రవికుమార్, ఎస్ఐలు , కళాశాల అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర కాలనీ లో కుటుంబం ఆత్మహత్య కు కారకులైన వారిని శిక్షించాలి

ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ

నవతెలంగాణ-హైదరాబాద్ :



ముషీరాబాద్ లోని గంగపుత్ర కాలనీ లో నాలుగేళ్ళ చిన్నారితో సహ భార్యాభర్తలు ఉరివేసుకోవడం విచారకరమని ఈ ఘటనకు కారణాలను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ ఘటనపై ఈ రోజు ఐద్వా నగర్ కమిటీ ఆధ్వర్యంలో కవాడిగూడా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి మాట్లాడుతూ బిర్లా సైన్స్ సెంటర్ లో పని చేస్తున్న చిత్రలేఖను అక్కడి అధికారులు పలు మార్లు వేధింపులకు గురి చేశారని పోలీస్ స్టేషన్ లో ఆమె గతంలో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని,చివరికి ఆమెను అకారణంగా ఉద్యోగంనుండి తొలగించడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నదని చెప్పారు.ఈ ఘటన కు కారకులైన వారిని శిక్షించాలని కోరారు.నగర కార్యదర్శి కె.నాగలక్ష్మి మాట్లాడుతూ నగరంలో పని ప్రదేశాలలో మహిళలు అనేక వేధింపులకు గురవుతున్నారని చిత్రలేఖ కేసులో ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేయాలని,నిష్పక్షపాతంగా నేరస్థులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలుఏ.పద్మ,పి.విమల,కె.లక్ష్మీ,మంగమ్మ, లావణ్య,అన్నమ్మ,రాణి తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రచారం

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు బల్ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి అడిక్‌మెట్‌లోని దయానంద్‌నగర్, శ్రీచైతన్య స్కూల్ గల్లీ తదితర బస్తీల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాద యాత్ర నిర్వహించారు. ఇంటింటికి జరుగుతూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరోమారు తనకు అవకాశం కల్పించాలని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా నన్నారు. ఈ పాద యాత్రలో సురేందర్, ఇన్‌చార్జి చంద్రశేఖర్‌గౌడ్, ఇంద్ర సేన రెడ్డి,నేత శ్రీని వాస్,ఖాదీర్, కిషోర్,రవి యాదవ్,అస్లాం, గ్యాని, హరీష్ రాజు,నాగులు ,సత్యనారాయణ, ప్రేమ్,అనురాధ,మంగ తదితరులు పాల్గొన్నారు

ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి విజయారెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



నియోజక పరిధిలో ప్రజలకు వచ్చిన సమస్యలు పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటానని, ఈ బస్తీ నేడు నగరానికే ప్రధాన ప్రాంతంగా మారిందని గుర్తు చేస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ బంజారాహిల్స్ ఇందిరానగర్,రోడ్ నెంబర్ 2లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆమె మహిళా సంఘాలతో ముందుగా సమావేశమై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని తూచా తప్పక పాటిస్తుందని అలాగే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో బస్తీలు ఏర్పాటు చేసి అడవుల్లో ఉన్న వాటిలో గుడిసెలు వేసి రహదారులు విద్యుత్తు మంచినీటి సరఫరా అందించిన పిజెఆర్ వారసరాలుగా మీ అందరికీ మాటిస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ మాట్లాడారు. ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హయంలోనే న్యాయం జరిగిందని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.